అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :07 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 09 - సెప్టెంబర్- 2025

## భారత్‌ను చూసి నేర్చుకోండి..

### మోదీ పాలసీపై ఇజ్రాయెల్ నిపుణుడి ప్రశంసలు

- 'దేశ గౌరవం'ను వ్యూహాత్మక ఆస్తిగా మార్చుకోవడంలో మోదీ విజయం సాధించారన్న జకి షలోమ్
- ట్రంప్ ఫోన్ కాల్స్‌ను కూడా తిరస్కరించిన మోదీ వైఖరిపై ప్రశంసలు
- ఇజ్రాయెల్ స్పందన గందరగోళంగా ఉంటోందని నిపుణుడి విమర్శ



ఢిల్లి : అంతర్జాతీయ సంబంధాల్లో 'దేశ గౌరవాన్ని' ఒక వ్యూహాత్మక ఆస్తిగా ఎలా కాపాడుకోవాలో భారత్ నుంచి ఇజ్రాయెల్ పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆ దేశానికి చెందిన ప్రముఖ రక్షణ రంగ నిపుణుడు జకి షలోమ్ అభిప్రాయపడ్డారు. మిస్‌గవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ సెక్యూరిటీలో సీనియర్ ఫెలోగా పనిచేస్తున్న ఆయన, 'జెరూసలెం పోస్ట్'కు రాసిన ఒక వ్యాసంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని కొనియాడారు. పాకిస్థాన్‌తో ఘర్షణలు, అమెరికా విధించిన టారిఫ్‌ల వంటి క్లిష్ట సమయాల్లో ప్రధాని మోదీ దృఢమైన వైఖరిని ప్రదర్శించారని షలోమ్ గుర్తుచేశారు. మిగతా..2లో

## 70కి పైగా బీసీ కుల సంఘాల నేతలతో కవిత భేటీ



- బీసీ హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన కవిత
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను విస్మరించారని ఆరోపణ
- 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణ

## జీ20 దేశాల్లో భారత్‌దే రికార్డ్..

- జీ20 దేశాల్లోనే అత్యల్పంగా భారత్‌లో నిరుద్యోగ రేటు
- కేవలం 2 శాతంగా ఉందని వెల్లడించిన కేంద్ర మంత్రి మాండవీయ
- ప్రపంచ ఆర్థిక వేదిక నివేదికను ఉటంకించిన మంత్రి
- ఎన్సీఎస్ పోర్టల్ ద్వారా అందుబాటులో 44 లక్షల ఉద్యోగాలు
- యువత కోసం రూ. 2 లక్షల కోట్లతో ఐదు కీలక పథకాలు
- మెంటర్ టుగెదర్, స్విక్కర్‌తో కేంద్ర కార్మిక శాఖ ఒప్పందాలు



ఢిల్లి : భారతదేశం ఉద్యోగ కల్పనలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలైన జీ20 దేశాలతో పోలిస్తే మన దేశంలోనే నిరుద్యోగ రేటు అత్యల్పంగా ఉందని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్) విడుదల చేసిన 'ది ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్ 2025' ప్రకారం భారతదేశంలో నిరుద్యోగ రేటు కేవలం 2 శాతంగా నమోదైందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాండవీయ ప్రసంగించారు. దేశ ఆర్థిక వృద్ధికి అనుగుణంగా అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగాయని, ప్రభుత్వ పథకాలు

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్

- రైతుల సమస్యలపై నిరసనగా ఈ నిర్ణయం
- తెలంగాణలో యూరియా కొరతను పట్టించుకోవడం లేదని ఆరోపణ
- ముఖ్యంగా యూరియా కొరత రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని,



హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఈరోజు ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడిన బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు సురేశ్ రెడ్డి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే, అన్ని కోణాల్లో ఆలోచించి ఓటింగ్‌లో పాల్గొనకూడదని నిర్ణయానికి వచ్చినట్లు

## రాజకీయ అంశాల్లో జోక్యం చేసుకోబోం'

### సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంలో ఊరట

- రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువు నష్టం దావా కేసును కొట్టేసిన సుప్రీంకోర్టు
- రాజ్యాంగాన్ని మారుస్తున్నారంటూ ఎన్నికల్లో ప్రచారం చేయడంపై బీజేపీ పిటిషన్



మిగతాది 2లో

## ఏపీలో 11 మంది ఐఏఎస్‌ల బదిలీ... టీటీడీకి కొత్త ఈవో

- రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ లకు స్థానచలనం
- టీటీడీ నూతన ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ నియామకం
- ప్రస్తుత ఈవో శ్యామలరావు జీఏడీ ముఖ్య కార్యదర్శిగా బదిలీ
- రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబు
- పనితీరు ఆధారంగా బదిలీలు చేపట్టిన ప్రభుత్వం
- పలువురు అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగింత




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ బదిలీలు జరిగాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మిగతా..2లో

## రాష్ట్రంలో యూరియా కొరత లేదు... వైసీపీ విష ప్రచారం నమ్మొద్దు

- యూరియా కొరతపై వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందన్న పార్థసారథి
- రైతుల్లో కృత్రిమ భయాందోళనలు సృష్టించి లబ్ధి పొందే ప్రయత్నమని ఆరోపణ
- తాము 7 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని వెల్లడి
- వ్యవసాయం, సాగునీటిపై చర్చకు రావాలని వైసీపీకి సవాల్




రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు మిగతా..2లో

## స్టాక్ ఎక్స్ఛేంజ్ లో బెల్ మోగించిన బాలకృష్ణ...

### తొలి సౌత్ హీరోగా అరుదైన ఘనత

- ముంబైలోని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ను సందర్శించిన బాలకృష్ణ
- ట్రేడింగ్ ప్రారంభ సూచికగా బెల్ మోగించిన నందమూరి హీరో
- ఈ గౌరవం పొందిన తొలి దక్షిణ భారత నటుడిగా రికార్డు
- బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి పనులపై ముంబై పర్యటన
- ఇది తెలుగు ప్రజల విజయమని బాలకృష్ణ వ్యాఖ్య
- ఈ క్షణం తనకు మరపురానిదని పేర్కొన్న బాలయ్య




మిగతాది 2లో

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో ట్రేడింగ్




ప్రారంభానికి సూచికగా మోగించే గంటను ఆయన మోగించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా అందరితో పంచుకున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న మొట్టమొదటి దక్షిణ భారత నటుడిగా ఆయన

## ఉప రాష్ట్రపతి ఓటింగ్ ఏజెంట్లుగా రామ్మోహన్ నాయుడు, కిరణ్ రిజిజు, శ్రీకాంత్ షిండే

- భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలు
- ఎన్డీయే కూటమి అభ్యర్థి రాధాకృష్ణన్ గెలుపు లాంఛనమే
- ఓటింగ్ ఏజెంట్ గా టీడీపీ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



అమరావతి : దేశ ఉప రాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఖాళీ అయిన ఈ పదవి కోసం రేపు పోలింగ్ జరగనుంది. అధికార ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓటింగ్ ఏజెంట్లను నియమించింది. వీరిలో తెలుగుదేశం పార్టీకి చెందిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు మరో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు, ఎంపీ శ్రీకాంత్ షిండే ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. పార్లమెంటు ఉభయ సభలకు చెందిన మొత్తం 781 మంది ఎంపీలు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో లోక్‌సభ నుంచి 542 మంది, రాజ్యసభ నుంచి 239 మంది సభ్యులు ఉన్నారు. అభ్యర్థి గెలుపొందాలంటే కనీసం 391 ఓట్లు సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుత బలాబలాలను పరిశీలిస్తే, ఎన్డీఏ కూటమికి 422 మంది సభ్యుల మద్దతు ఉంది. దీంతో వారి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం దాదాపు ఖాయంగా

విజేత



మొదటి పేజి తరువాయి

## ఏపీలో 11 మంది ఐఏఎస్‌ల బదిలీ... టీటీడీకి కొత్త ఈవో

ఈవోగా సీనియర్ అధికారి అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. ప్రస్తుతం టీటీడీ ఈవోగా పనిచేస్తున్న శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ ప్రకాశ్ స్థానంలో కృష్ణబాబును నియమించారు. రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ముఖేశ్ కుమార్ మీనా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, అటవీ పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే బాధ్యతలు చేపట్టనున్నారు. ఇతర ముఖ్య నియామకాల్లో భాగంగా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్‌ను, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్‌ను ప్రభుత్వం నియమించింది. ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్, పరిశ్రమలు, కార్మిక శాఖ కమిషనర్‌గా శేషగిరిబాబును నియమించారు. ఎండోమెంట్ రెవెన్యూ కార్యదర్శిగా హరి జవహర్‌లాల్‌కు బాధ్యతలు అప్పగించారు. గత కొద్ది రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఐఏఎస్ అధికారుల పనితీరుపై సమీక్షలు జరిపారు. పరిపాలనలో వేగం పెంచేందుకు, అధికారుల పనితీరును మెరుగుపరిచేందుకు ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. పనితీరును ప్రామాణికంగా తీసుకుని, సమర్థులైన అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించాలనే లక్ష్యంతో ఈ బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## భారత్‌ను చూసి నేర్చుకోండి..
## మోదీ పాలసీపై ఇజ్రాయెల్ నిపుణుడి ప్రశంసలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను కూడా మాట్లాడేందుకు నిరాకరించడం ద్వారా, తన దేశ గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారనే బలమైన సందేశాన్ని మోదీ పంపారని ఆయన వివరించారు. "దేశ గౌరవం అనేది కేవలం విలాసవంతమైన విషయం కాదు, అదొక కీలకమైన వ్యూహాత్మక ఆస్తి. మోదీ చర్యలు కఠినంగా అనిపించినా, భారత్‌ను తక్కువగా చూడటాన్ని అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు" అని షలోమ్ తన వ్యాసంలో పేర్కొన్నారు. మరోవైపు, ఖాన్ యూనిస్‌లోని నాస్సెర్ ఆసుపత్రిపై దాడి విషయంలో ఇజ్రాయెల్ వైఖరి గందరగోళంగా, ఆత్రుతతో కూడుకున్నదిగా ఉందని ఆయన విమర్శించారు. ఇజ్రాయెల్ స్పందన కారణంగా అమాయకులను చంపామన్న సంకేతాలు ప్రపంచానికి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దాడిలో 20 మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ ప్రదర్శిస్తున్న నిబద్ధత, స్పష్టత ఇజ్రాయెల్‌కు ఆదర్శం కావాలని షలోమ్ సూచించారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్

ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా కొరత రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని, ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పలుమార్లు కోరినా వారు విఫలమయ్యారని సురేశ్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాల వైఫల్యానికి నిరసన తెలిపేందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నామని, బ్యాలెట్‌పై 'నోటా'కు అవకాశం లేనందున ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉంటున్నామని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తోందని కూడా ఆయన ఆరోపించారు. రేపు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరఫున సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇద్దరు అభ్యర్థుల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని, వారు తమ రంగాల్లో నిష్ణాతులని సురేశ్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక అభ్యర్థి తమ రాష్ట్రానికి చెందినవారే అయినప్పటికీ, రైతుల సమస్యలకే తమ పార్టీ మొదటి ప్రాధాన్యం ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## 70కి పైగా బీసీ కుల సంఘాల నేతలతో కవిత భేటీ

బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, ఇందుకోసం ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ కుల సంఘాల నాయకులతో ఈరోజు ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఎన్నికల ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. బీసీల రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పటివరకు పార్లమెంటులో ఎందుకు ప్రస్తావించలేదో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఆమె దుయ్యబట్టారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పించాలని కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని బీసీ సంఘాలను కలుపుకొని, రిజర్వేషన్ల సాధన కోసం ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని ఆమె తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలు ప్రధానంగా చర్చించారు.

## ఉప రాష్ట్రపతి ఓటింగ్ ఏజెంట్లుగా
## రామ్మోహన్ నాయుడు, కిరణ్ రిజిజు, శ్రీకాంత్ షిండే

కనిపిస్తోంది. మరోవైపు, ఇండియా కూటమికి 311 మంది సభ్యుల బలం ఉండగా, మరో 45 మంది ఇతరులు ఉన్నారు. తాను ఏ పార్టీకి చెందినవాడిని కాదని, పార్టీలకు అతీతంగా విజ్ఞతతో ఓటు వేయాలని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇప్పటికే ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ జరిగి ఏమైనా సమీకరణాలు మారతాయా అని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. అయినప్పటికీ, సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థికే విజయావకాశాలు మెండుగా ఉన్నాయి.

## స్టాక్ ఎక్స్ఛేంజ్ లో బెల్ మోగించిన బాలకృష్ణ...
## తొలి సౌత్ హీరోగా అరుదైన ఘనత

ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. "ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో చిరస్మరణీయ, మరపురాని ఘట్టం. ఈ రోజు నేను మా బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రతినిధులతో ముంబై పర్యటనలో భాగంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ని సందర్శించడం జరిగింది. ఆ సందర్భంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అధికారులు చూపిన ఆత్మీయత, ఇచ్చిన గౌరవం నా హృదయాన్ని తాకింది. ప్రత్యేక ఆహ్వానం ఇచ్చి, నాకు స్టాక్ ఎక్స్ఛేంజ్ బెల్ మోగించే అవకాశాన్ని ఇచ్చారు. దక్షిణ భారతీయ నటుడిగా, హీరోగా ఈ వేదికపై బెల్ మోగించిన మొదటి వ్యక్తిగా నిలవడం నాకు గర్వకారణం మాత్రమే కాదు... ఇది నా తెలుగు ప్రజల ప్రేమ, ఆదరణ, ఆశీర్వాదాల ప్రతిఫలమని భావిస్తున్నాను. ఈ క్షణం నాకు మరపురానిది. ఇది వ్యక్తిగత ఘనత కాదని, మనందరి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని నమ్ముతున్నాను" అంటూ బాలయ్య వినమ్రంగా స్పందించారు.

## మీకు రివర్స్ వాకింగ్ తెలుసా?
## ఇలా నడిస్తే ఆరోగ్యానికి మేలు అంటున్న నిపుణులు!

రివర్స్ వాకింగ్? ఎప్పుడైనా ట్రై చేశారా? ఇలా నడిస్తే సూపర్ బెనిఫిట్స్ మీ సొంతం!

ప్రతి ఒక్కరూ సులభంగా చేసే వ్యాయామాల్లో వాకింగ్ ఒకటి. రోజూ కొంత సమయం నడవడం వల్ల శరీరానికి ఆరోగ్యకరమే కాకుండా, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు వాకింగ్ వల్ల షుగర్?, రక్తపోటు, కీళ్ల నొప్పులు లాంటి ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని వివరిస్తున్నారు. అయితే ఇందులో బ్రిస్క్ వాకింగ్, రేస్ వాకింగ్, స్ట్రోల్ వాకింగ్ ఇలా బోలెడన్ని రకాలు ఉన్నాయి. కానీ, మీరెప్పుడైనా రివర్స్ వాకింగ్ ట్రై చేశారా? ఇలా రివర్స్? వాకింగ్ చేయడం వల్ల కూడా కొన్ని ప్రత్యేకమైన ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. రివర్స్ వాకింగ్ అంటే ఏంటి: మనం సాధారణంగా ముందుకు నడుస్తుంటాం. కానీ, అడుగులు వెనక్కి వేస్తూ వ్యతిరేక దిశలో నడవటమే రివర్స్ వాకింగ్. మామూలుగా నడిచేటప్పుడు అడుగు ముందుకు వేస్తే మొదట మడమ భాగం నేలకు ఆనుతుంది. ఆ తర్వాత కాలు మొత్తం నేలపై ఆనుతుంది. కానీ రివర్స్ వాకింగ్‌లో ఇందుకు పూర్తి భిన్నంగా, కాలు వెనక్కి వేసే సమయంలో ఫస్ట్? కాలి వేళ్ల భాగం నేలకు ఆనుతుంది. ఆ తర్వాతే పాదం మొత్తం నేలకు తాకుతుంది. ఇలా ఒక్కో అడుగు వెనక్కి వేస్తూ రివర్స్ వాకింగ్ చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

రివర్స్? వాకింగ్? బెనిఫిట్స్?:

కేలరీలు బర్న్?: సాధారణ నడకకంటే రివర్స్ వాకింగ్‌లోనే ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ ప్రకారం మామూలుగా గంటకు 3.5 మైళ్ల వేగంతో నడిస్తే, 4.3 %వీజు%లు కేలరీలు బర్న్ అవుతాయని తెలిపింది. అదే సమయంలో రివర్స్ వాకింగ్ వల్ల 6.0 %వీజు%లు బర్న్ అవుతాయని వెల్లడించింది. కాబట్టి వేగంగా నడవడం కంటే రివర్స్ వాకింగ్ నిమిషానికి 40% ఎక్కువ కేలరీలు బర్న్ చేస్తుందని పేర్కొంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు: ఈ రివర్స్ వాకింగ్ వల్ల ఆస్టియో ఆర్థరైటిస్, జువెనైల్ రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇది కండరాలను బలోపేతం చేసి మోకాళ్లు, నడుము నొప్పి ఉన్నవారికి ఉపశమనాన్ని అందిస్తుందని చెప్పారు. రివర్స్ వాకింగ్ నడక వేగం, సమతుల్యత మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. స్టెబిలిటీ పెరుగుతుందట: ఈ తరహా వాకింగ్ వల్ల ముఖ్యంగా తొడ వెనక భాగంలోని కండరాలు మరింత బలంగా మారతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా స్టెబిలిటీ, కండరాల మధ్య సమన్వయం మెరుగవుతుందని వివరిస్తున్నారు. ఫలితంగా పడిపోయే ప్రమాదం తగ్గుతుందని, ముఖ్యంగా వృద్ధులకు బాగా ఉపయోగపడుతుందని నేషనల్? ఇన్?స్టిట్యూట్ ఆఫ్ హెల్త్? పరిశోధకులు వెల్లడించారు. కీళ్ల నొప్పులు తగ్గుతాయి: రివర్స్ వాకింగ్ వల్ల కీళ్లపై ఒత్తిడి తగ్గి కండరాలు బలోపేతం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇంకా వెన్ను నొప్పి, మెడ నొప్పి, గాయాల నుంచి త్వరగా కోలుకుంటారని వెల్లడిస్తున్నారు. ఇంకా బ్యాలెన్సింగ్ పెరిగి శరీరాకృతి మెరుగు పడుతుందని నేషనల్? ఇన్?స్టిట్యూట్ ఆఫ్ హెల్త్? పరిశోధకులు అంటున్నారు. ఇలా స్టార్ట్? చేయండి: కొత్తగా రివర్స్ వాకింగ్ ప్రయత్నించేవారు తమకు బాగా తెలిసిన ప్రాంతంలోనే ప్రారంభించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముందుగా నేలపై లేదా ట్రెడ్ మిల్‌పై చిన్న చిన్నగా అడుగులు వెనక్కి వేస్తూ ప్రారంభించాలని సలహా ఇస్తున్నారు.

# 'రాజకీయ అంశాల్లో జోక్యం చేసుకోబోం'

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా దాఖలు అయిన పరువు నష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ రాష్ట్ర బీజేపీ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్ రెడ్డి ప్రచారం చేయడంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పిటిషన్ దాఖలు చేశారు. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. ఈ ఉత్తర్వులను కాసం వెంకటేశ్వర్లు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని, కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వెల్లడించింది. అసలేం జరిగింది : గత సంవత్సరం లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి బీజేపీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగంపై బీజేపీ



నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. బీజేపీకి పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. వీడియో, ఆడియో క్లిప్పింగ్‌లను కోర్టు సమర్పణ : బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల టైంలో చెప్పారని కాసం కాసం వెంకటేశ్వర్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం వీడియో, ఆడియో క్లిప్పింగ్‌లను సైతం వెంకటేశ్వర్లు కాసం కోర్టుకు సమర్పించారు. కేసును కొట్టేయాలని హైకోర్టును ఆశ్రయించిన రేవంత్ రెడ్డి : ఈ తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని సీఎం కోరారు. రాజకీయ పరమైన అంశాల్లో జోక్యం చేసుకోం : రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిగిన హైకోర్టు బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావాను కొట్టివేసింది. హైకోర్టు ఉత్తర్వులను బీజేపీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్?ను డిస్మిస్ చేసింది. రాజకీయ పరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు తెలిపింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని, కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వెల్లడించింది.

# జీ20 దేశాల్లో భారత్‌దే రికార్డ్..

మొదటి పేజి తరువాయి



ఇందుకు ఎంతగానో దోహదపడ్డాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కెరీర్ సర్వీస్ (ఎన్సీఎస్) పోర్టల్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు 'మెంటర్ టుగెదర్', 'క్విక్కర్' సంస్థలతో కార్మిక మంత్రిత్వ శాఖ అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది. ప్రస్తుతం ఎన్సీఎస్ పోర్టల్‌లో దాదాపు 52 లక్షల కంపెనీలు, 5.79 కోట్ల మంది ఉద్యోగార్థులు రిజిస్టర్ చేసుకున్నారని మంత్రి వివరించారు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 7.22 కోట్ల ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం 44 లక్షలకు పైగా ఉద్యోగాలు యాక్టివ్‌గా ఉన్నాయని ఆయన తెలిపారు. ఉద్యోగ సమాచారం అందించడమే కాకుండా ఉపాధికి సంబంధించిన అన్ని సేవలకు దీనిని ఒకే వేదికగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు పెద్దపీట వేసిందని మాండవీయ గుర్తుచేశారు. యువతలో నైపుణ్యం, ఉపాధి కోసం రూ. 2 లక్షల కోట్ల బడ్జెట్‌తో ఐదు ప్రధాన పథకాలను ప్రకటించిందని తెలిపారు. ఇందులో భాగంగా, రూ. 99,446 కోట్ల కేటాయింపులతో ప్రారంభించిన 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (పీఎం-వీబీఆర్‌వై) ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించడం లక్ష్యమని పేర్కొన్నారు. వీరిలో 1.92 కోట్ల మంది తొలిసారిగా ఉద్యోగాల్లో చేరే యువత ఉంటారని అన్నారు. కొత్తగా కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా ఉద్యోగార్థులకు మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. 'మెంటర్ టుగెదర్' భాగస్వామ్యంతో మొదటి ఏడాదిలోనే 2 లక్షల మంది యువతకు వ్యక్తిగత కెరీర్ మార్గదర్శకత్వం అందించనున్నారు. ఇక 'క్విక్కర్' ఒప్పందం ద్వారా దేశవ్యాప్తంగా 1,200 నగరాల నుంచి రోజూ 1,200కు పైగా ఉద్యోగ ప్రకటనలను ఎన్సీఎస్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచనున్నారు. ఇది గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు... వైసీపీ విష ప్రచారం నమ్మొద్దు

మొదటి పేజి తరువాయి

పార్థసారథి తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని ఆయన మండిపడ్డారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేకే వైసీపీ ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.

### యూరియా కొరత లేదు.. లెక్కలు ఇవిగో!

యూరియా విషయంలో వాస్తవాలను వక్రీకరించి, లేని కొరతను సృష్టిస్తున్నారని పార్థసారథి ఆరోపించారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకు తగ్గట్టుగానే ఎరువుల సరఫరాలో పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. "జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారు. కానీ మేము ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చాం. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94,482 టన్నులు సరఫరా చేశాం. మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఈ నెల 10వ తేదీలోగా రైతులకు చేరనుంది. వాస్తవాలు ఇలా ఉంటే, కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన ఎరువులన్నీ అందుబాటులో ఉన్నాయని భరోసా ఇచ్చారు.

### వ్యవసాయాన్ని నాశనం చేసింది మీరు కాదా?

గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం



చేశారని పార్థసారథి నిప్పులు చెరిగారు. "రైతు బాంధవులం అని చెప్పుకునే మీరు, ధాన్యం కొనుగోలు చేసి నెలల తరబడి డబ్బులు చెల్లించలేదు. మీరు ఎగ్గొట్టిన రూ.1,624 కోట్ల ధాన్యం బకాయిలను, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చెల్లించింది. మీరు 42 లక్షల టన్నుల ధాన్యం కొంటే, మేము 68 లక్షల టన్నులు కొని, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. ఇదే మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఆయన పేర్కొన్నారు. మామిడి, పొగాకు, కోకో, ఉల్లి వంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైతే, తమ ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకుని రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్, ఆ ప్రాంత రైతుల జీవనాధారమైన డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని రద్దు చేసి వారిని నిండా ముంచారని విమర్శించారు.

### సాగునీటిపై చర్చకు సిద్ధమా?

సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని మంత్రి ఆరోపించారు. "పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేసి, ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేని స్థితికి తీసుకొచ్చారు. కానీ చంద్రబాబు 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నారు. మేము గతంలో నీటిపారుదల రంగానికి రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తే, మీరు కేవలం రూ.30 వేల కోట్లతో సరిపెట్టారు. కనీసం కాలువల మరమ్మతులు కూడా చేయలేదు. ఇప్పుడు మేం 2024-29 మధ్య సాగునీటి రంగానికి లక్షన్నర కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు. దమ్ముంటే వ్యవసాయం, సాగునీటి రంగాలపై చర్చకు రావాలని వైసీపీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపిందని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని పార్థసారథి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మంత్రులందరికీ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించారని ఆయన తెలిపారు.

# రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై
# టారిఫ్ విధించడం సరైన నిర్ణయమే




రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన చర్యేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ అన్నారు. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి వేదిక పంచుకోవడంపై ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన అతిపెద్ద డ్రోన్ల దాడిపై జెలెన్‌స్కీ మండిపడ్డారు. రష్యాపై కఠిన ఆంక్షలను విధించాల్సిన సమయం ఆసన్నమైందని పశ్చిమ దేశాలకు పిలుపునిచ్చారు. "మనం పుతిన్?పై ఒత్తిడి తీసుకురావడం అవసరం. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరిగానే ఉన్నారని నేను అనుకుంటున్నా. కొన్ని దేశాలు ఇంకా రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నాయి. ఇది అన్యాయం. రష్యా నుంచి ఏదీ కొనుగోలు చేయకూడదు. యుద్ధాన్ని పరిష్కరించాలంటే రష్యాతో అన్ని రకాల డీల్స్ ఆపేయాలి. ట్రంప్ ఒత్తిడి తెస్తారని నేను నమ్ముతున్నా. పుతిన్? వద్ద ఉన్న ఆయుధం 'చమురు'. పుతిన్?ను ఆపాలంటే ఆ ఆయుధాన్ని తీసేయాలి. ప్రపంచ దేశాలు రష్యాపై ప్రకటనలు చేయకుండా ఆంక్షలు పెట్టాల్సిన అవసరం ఎంతో ఉంది. రష్యా దాడులు మాటలతో ఆగవు. ఆర్థికంగా, రాజకీయంగా ఒత్తిడి పెంచితేనే పుతిన్ వెనక్కి తగ్గుతారు" అని జెలెన్? స్కీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రష్యాపై రెండో దశ ఆంక్షలు విధించేందుకు ట్రంప్ సర్కార్ సిద్ధమవుతోంది. మాస్కోపై అదనపు టారిఫ్‌లు వేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికాతో పాటు ఐరోపా సమాఖ్య దేశాలు ద్వితీయ సుంకాలు విధిస్తే మాస్కో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుందని అమెరికా ఆర్థికమంత్రిగా స్కాట్ బెసెంట్ చెప్పిన చేసిన కొద్ది గంటలకే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల కాలంలో ఉక్రెయిన్?తో యుద్ధాన్ని ముగించాలని భారత్? కూడా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధాని మోదీ అటు పుతిన్, ఇటు జెలెన్‌స్కీతో చర్చలు జరపుతున్నారు. పుతిన్?తో భేటీకి ముందుకు కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో ఫోన్?లో మాట్లాడారు. అప్పటి పరిస్థితులపై మోదీతో తన అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ వివాదాన్ని వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కరించాలని పునరుద్ఘాటించారు. యుద్ధం ముగింపు విషయంలో సాధ్యమైన సహకారాన్ని అందించేందుకు, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. ఆ తర్వాత కీలక కీలక అంశాలపై వివరంగా చర్చించినట్లు జెలెన్‌స్కీ సైతం పేర్కొన్నారు. అయినా జెలెన్? స్కీ నుంచి భారత్‌పై ప్రతికూల ప్రకటన వెలువడటం గమనార్హం.

# యూరియా కోసం రైతులు ధర్నా

రెబ్బెన సహకార సంఘం వద్ద రెండువందల మంది రైతుల పడిగాపులు.....

యూరియా పంపిణీపై రాస్తారోకో రెబ్బెన పిఏసిఎస్ వద్ద ఉద్రిక్తత




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:** కొమరం భీమ్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని సహకార సంఘం వద్ద సోమవారం రెండు వందల మంది రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు యూరియా వచ్చి కూడా అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి టోకెన్లు ఇచ్చి నెల రోజులు అవుతున్నా యూరియా మాత్రం ఇవ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తాము రోజు కూలీ పోగొట్టుకుని కైకిలి పోయే సన్నకారు రైతులమని యూరియా లేక పంట ఎండిపోతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమకు వెంటనే యూరియా ఇవ్వాలని వారు కోరుతున్నారు

# ఆల్ పార్టీ సమావేశాన్ని బహిష్కరించిన నాయకులు

ఓటర్ జాబితాను మరల సవరించి పంపాలని డిమాండ్.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం ఆల్ పార్టీ సమావేశాన్ని ఆల్ పార్టీ నాయకులు బహిష్కరించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ అధ్యక్షతన ఆల్ పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమాజంలో పాల్గొన్న ఆల్ పార్టీ నాయకులు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30వ తేదీ గ్రామాల వారి ఓటర్ లిస్టు పంపించడం జరిగింది. 14 గ్రామాల నుండి వివిధ పార్టీ నాయకులు ఓటర్ లిస్టును పరిశీలించి, ఆయా గ్రామాలలో చనిపోయిన వారి జాబితా, డబల్ ఓట్లు, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల లిస్టును ఒకే చోటికి చేర్చాలని ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన గుర్తుతెలియని ఓటర్లను లిస్టులో నుండి తొలగించాలని ఎంపీడీవో వెంకటమ్మకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారం రోజులు గడిచిన అప్పుడు ఏ జాబితా అయితే ఇచ్చారో ఇప్పుడు అదే జాబితా ఇవ్వడం విచారకరమన్నారు. జడ్పిటిసి, ఎంపీటీసీ పరిధి ఓటర్ జాబితాలు సవరించలేదు. జాబితాను మరల సవరించాలని జాబితాలు సవరించకుండా సమావేశం పెట్టడం సబబు కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి, డీఎస్పీ పార్టీ నియోజకవర్గ కోశాధికారి బంగారుగళ్ల మహేందర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాలశివుడు, సిపిఐ మండల కార్యదర్శి కావలి సురేష్, సిపిఐ జిల్లా కమిటీ మెంబర్ నీలమ్మ, సహాయ కార్యదర్శి జంగిలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత్ సాక్షరత సమర్ధవంతంగా నిర్వహించాలి...

చదువుకుందాం రండి - చదువు నేర్పుదాం పదండి..

ఎంపీడీవో- రమేష్ దీన్ దయాల్..

ఎం ఈ ఓ - వెంకటేశ్వర్లు.



**అక్షర విజేత మునగాల:-** నవభారత్ సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎంపీడీవో రమేష్ దీని దయాల్ మాట్లాడుతూ. నిరక్షరాశులయినా వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దటానికి , చదవటం, వ్రాయటం, నేర్చుకోవడం వలన సమాజంలో మోసపోకుండా ఉంటారని తెలియపరిచారు. అలాగే ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాశులను గుర్తించి 100 శాతం ప్రాథమిక అక్షరాసులుగా తీర్చిదిద్దడంతో సమాజంలో దూపిడికి గురి కాకుండా, కుటుంబ అభివృద్ధికి తోడ్పడతారని అన్నారు. ఉల్లాస్ నవభారత్ సాక్షరత కార్యక్రమాన్ని మండల స్థాయిలో వేగవంతం చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అరుణాకర్, ఆర్పీలు ఉపేందర్, కోటేశ్వరరావు, సిఆర్పీలు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వివోఏ పాల్గొన్నారు.

# యూరియా కొరత బారులు తీరిన రైతులు




**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. ఉదయం నుండి ఎండలో నిలబడి ఒక సంచీ యూరియా కోసం వేచి చూస్తున్న దృశ్యం గ్రామీణ ఆర్థిక పరిస్థితిని స్పష్టంగా చూపిస్తోంది. విత్తనాలు వేసిన పంటలకు ఎరువులు తక్షణం అవసరం అయిన పరిస్థితుల్లో, రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి రావడం రైతాంగానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఎరువు దొరకక పంటలు ఎండిపోతాయనే ఆందోళనలో రైతులు ఉన్నారు. ఒక సంచీ కోసం ఇంతలా కష్టాలు పడాల్సిన పరిస్థితి రావడం పట్ల రైతులు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతు బంధు, రైతు భీమా అంటూ నినదిస్తున్న ప్రభుత్వానికి ఇప్పుడు రైతు సమస్యలు వినిపించడం లేదని రైతులు మండిపడుతున్నారు .ప్రభుత్వం తక్షణమే యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పంటలు దెబ్బతిని రైతాంగం మరింత ఆర్థిక కష్టాల్లో పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎరుపెక్కని ఎర్రజెండా.!

మసక బారిన గుడిసెల పోరాటం..

గుడిసెల పోరాటంలో తప్పు ఎవరిది..?

ఏళ్లు గడుస్తున్న పరిష్కరణ చూపని పోరాటం.

గుడిసెకు పెట్టిన ఖర్చు బూడిద పాలు.

నష్టపోయిన నిరుపేదలు.

హామీలకే పరిమితమైన ఎమ్మెల్యేలు మంత్రులు



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** కాయ కష్టం చేసి నిరుపేదలు పైసా పైసా కూడబెట్టి దుబాయ్ కుంటలో ఏర్పాటు చేసుకున్న గుడిసెల పోరాటం బూడిద పాలు అయ్యేనా.. నిరుపేదలు పూట గడవని పరిస్థితిలో ఉన్న నివాసం ఉండటానికి ఉచితంగా ప్రభుత్వ స్థలం వస్తాదని ఆశతో వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని అమరచింత సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు ఏర్పాటు చేసుకున్న. ఏళ్లు గడుస్తున్న సమస్య పరిష్కారం కాకపోవడంతో నిరుపేదల ఆవేదన వర్ణతీరం అమరచింత కమ్యూనిస్టు పార్టీ ఘనమైన చరిత్ర కు సాక్ష్యం అలాంటి ఎర్రజెండా ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న ఫలితం దక్కకపోవడంతో నిరుపేద ప్రజలను వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ప్రజల పక్షాన నిలబడే శక్తిగా కమ్యూనిస్టులు అంటే సమాజంలో ఎనలేని గౌరవం.. వారి పోరాటాలపై సమాజంలో అపార నమ్మకం. సంపాదన పదవులు కులమత రాజకీయాలకు దూరంగా. ప్రజల శ్రేయస్ కోసం ఉన్నత ఆశయాలే ఆయుధాలుగా పోరాటాలు కొనసాగించారు. అమరచింత నిరుపేద వాడవాడలో గుడిసెల పోరాటంలో రెపరెపలాడిన ఎర్రజెండా అలాంటి పోరాటంలో గత సంవత్సరాలుగా నిరుపేదలకు న్యాయం జరగకపోవడంతో ప్రజల్లో విమర్శలకు దారి తీస్తుంది నిజాయితీగా ప్రజల తరఫున పోరాడే కామ్రేడ్లు కరువయ్యారా.. పార్టీ సిద్ధాంతాలు విధానాల వ్యక్తిగత అవసరాలు స్వ ప్రయోజనాల కోసం అని వినిపిస్తుంది. నిరుపేదలకు పూర్తి భరోసా లభించడం లేదు..నిరుపేదలకు నిజమైన కమ్యూనిస్టులతోనే సరైన న్యాయం లభిస్తుంది అన్న వాదన వినిపిస్తుంది ఇప్పటికైనా గత ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ గుడిసెలు పోరాట సమస్యను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు

# విద్యుత్ ఘాతానికి గుర్రై పాడి గేదే మృతి





20 రోజుల క్రితమే కొన్న గేదె మృతి చెందడంతో లబోదిబోమంటున్న రైతు.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** విద్యుత్ ప్రమాదంలో పాడి గేదె మృతి చెందడంతో రైతు లబోదిబోమన్నాడు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన పాడి రైతు పుణ్యమూర్తి రాములుకు చెందిన గేదె సోమవారం ఉదయం విద్యుత్ షాక్ గుర్రై చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు చేసేటప్పుడు మట్టి పోయడం వల్ల ట్రాన్స్ఫార్మర్ దిమ్మ ఎత్తు తగ్గడం వల్ల ప్రమాదం జరిగింది. 20 రోజుల క్రితమే 1లక్ష 20 వేల రూపాయలతో కొనుగోలు చేశానని మరో 15 రోజులలో దూడకి జన్మనిచ్చేదని రైతు తెలిపారు. నజ్దిక్ సింగారం నుండి మీరా?న్ పేట్ వెళ్లేదారిలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు ఎటువంటి కంచె లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. పశువుల స్థానంలో మనుషులు ఉంటే ఎవరు బాధ్యులని, ఇప్పటికైనా ట్రాన్స్ఫార్మర్లకు కంచలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పెన్షన్లు పెంచాలి





నినాదాలతో కలెక్టరేట్ ముందు మహాధర్న

పి. ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు,మల్లికార్జున మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు ఇతర ఆసరా పెన్షన్లు 4 వేలకు తీవ్రవైకల్యం గల వికలాంగులకు పదిహేను వేల రూపాయలు వెంటనే ఇవ్వాలనీ మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ అన్నారు. సోమవారం మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికారాబాద్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మహా ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలనీ అన్నారు. ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ లేదా ఆర్డినెన్స్ ద్వారానైనా అమలు చేయాలనీ అన్నారు. వికలాంగుల రక్షణ చట్టాన్ని మరింత పటిష్టం చేయాలనీ ,ఎస్సీ అట్రాసిటీ ఆక్ట్ మాదిరిగా వారికి కఠినమైన సెక్షన్లను వారి సంక్షేమం కోసం తయారు చేయాలనీ అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలనీ,ఆర్టీసీలో నాలుగు శాతం బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలనీ ,ఆర్టీసీ వ్యాపార సముదాయాలలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ అన్నారు.యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో ఒక వై ఆర్ డి ట్రస్ట్ ఏర్పాటు చేసి అవసరమైన స్థలం నిధులు కేటాయించి, ప్రారంభించాలనీ ,ఐకెపి మెప్మా ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాలలో వికలాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రోత్సహించాలనీ అన్నారు.ఆయా కారణాల వలన రుణాలు చెల్లించలేఖ పోయిన గ్రూపులను ఆయా అప్పులను మాఫీ చేసి ఆ గ్రూపులను పునరుద్ధరించాలి, అన్ని ప్రభుత్వ శాఖలు సంస్థలు స్థానిక సంస్థలలో ఐదు శాతం నిధులు వికలాంగుల వివిధ సంక్షేమ అభివృద్ధికి ఖర్చు చేయాలనీ,ఆర్థిక సహకారం విషయంగా రూ. 5 లక్షల నుంచి 15 లక్షల వరక అవసరాన్ని బట్టి గ్రాంట్ రూపంలో స్వయం ఉపాధి పథకం కింద అర్హులైన వ్యక్తులకు అందించాలనీ అన్నారు.గ్రామ, మండల, నియోజకవర్గంలో, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సంబంధిత అన్ని రకాల రంగాల వ్యక్తులు సంస్థల భాగస్వామ్యంతో చట్టం అమలుపై విడివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ అన్నారు. వికలాంగులకు అన్ని సంక్షేమ పథకాలలో గ్రామీణ ప్రాంతాలలో 1.5 నుండి 6 లక్షల పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల నుండి 10 లక్షలకు ఆదాయపరిమితి పెట్టాలనీ అన్నారు. ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు 150 పని దినాల నుండి 200 దినాలకు కల్పించి తేలిక పనులు ఇవ్వాలనీ ,వికలాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతులు రూ.లు 5 లక్షల కు పెంచాలి వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూల్లో, కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కల్పించాలి, 18 సంవత్సరాల పైబడిన వికలాంగులకు చదువుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మోటార్రైజెడ్ వెహికల్స్ ఇవ్వాలనీ,అలాగే నెలకు 15 లీటర్లు ఇస్తున్న పెట్రోల్ సబ్సిడీని పునరుద్ధరించి 30 లీటర్లకు పెంచాలనీ అన్నారు. అక్టోబర్ 11న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే చేయూత పెన్షన్ దారుల వికలాంగుల పెన్షన్ దార్ల మహా గర్జన కార్యక్రమం లక్షలాది మందితో నిర్వహించే లోపే ముఖ్యమంత్రి స్పందించి వెంటనే పెన్షన్లను పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యాం ప్రసాద్, చేయూత పెన్షన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంజుల రెడ్డి, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ ఎమ్మార్పీఎస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్, జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, ఎం ఎస్ ఈ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మాదిగ, ఎన్ఎస్పి, జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, సీనియర్ నాయకులు గుట్ట కింది రవికుమార్,మహిళ నాయకురాలు పుష్ప రాణి, సునీత, పద్మమ్మ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు భరత్ కుమార్ మాదిగ, అప్పగల్ల రమేష్, బలరాం, పూడూరు మండల అధ్యక్షులు ఏసు మాదిగ, దోమ మండల ఉపాధ్యక్షులు వెంకట్, వికారాబాద్ మండల ఇన్చార్జులు శ్రీనివాస్, కిష్టయ్య, నవపేట్ మండల అధ్యక్షులు సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పరిహారంపై రాష్ట్రాల ఆందోళనలు



(సి.హెచ్.ప్రతాప్)

**అక్షరవిజేత :** దేశంలో పన్ను సంస్కరణల చరిత్రలో జీఎస్టీ ప్రవేశం ఒక మైలురాయి. "ఒకే దేశం - ఒకే పన్ను" అన్న నినాదంతో ప్రారంభమైన ఈ వ్యవస్థ, కేంద్రం -రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలకు కొత్త రూపం ఇచ్చింది. కానీ, ఆ రూపం నిలకడగా ఉండాలంటే రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడబడాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ భరోసా ఎంతవరకు ఉందన్న ప్రశ్న మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవలే పన్ను రేట్లను సవరించింది. 12% మరియు 28% స్లాబులను తొలగించి, కొత్తగా 5% మరియు 18% రేట్లను అమలు చేసింది. సిగరెట్లు, విలాస వస్తువులపై 40% ప్రత్యేక స్లాబ్ నిర్ణయించింది. వినియోగదారులకు ఇది తాత్కాలిక ఉపశమనం ఇచ్చినా, రాష్ట్రాలకు మాత్రం ఇది కొత్త భారంగా మారింది. కేంద్రానికి విస్తృతమైన పన్ను వనరులు ఉన్నప్పటికీ, రాష్ట్రాలు ప్రధానంగా జీఎస్టీ ఆదాయంపైనే ఆధారపడుతున్నాయి. ఈ కొత్త మార్పులతో ఈ ఏడాదిలోనే రూ.50,000 కోట్ల వరకు, వచ్చే ఏడాదిలో దాదాపు రూ.1.4 లక్షల కోట్ల వరకు ఆదాయ లోటు ఏర్పడే అవకాశముంది. ఇందులో 70 శాతం భారం రాష్ట్రాలపై పడనుంది. దీనిపై దక్షిణ రాష్ట్రాలు ప్రత్యేక ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు పరిహారం లేకుండా ఈ మార్పులు తమ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని స్పష్టం చేశాయి. అవి కేవలం పరిహారం డిమాండ్ చేయడమే కాకుండా, విలాస వస్తువులు, సిగరెట్లు వంటి 'సిన్ గూడ్స్'పై అదనపు పన్ను విధించి, ఆ ఆదాయాన్ని రాష్ట్రాలకు న్యాయంగా పంచాలని సూచిస్తున్నాయి. వినియోగదారులు రేట్ల తగ్గింపుతో లాభపడాలని, ఆ లాభాన్ని కార్పొరేట్లు లాభాలుగా మలచుకోకూడదని కూడా అవి స్పష్టంచేశాయి.ప్రత్యేకంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు ఈ పరిణామం మరింత సవాలు విసురుతోంది. తెలంగాణ తన మొత్తం పన్ను ఆదాయంలో దాదాపు 65% వరకూ జీఎస్టీ వసూళ్లపైనే ఆధారపడుతోంది. కొత్త స్లాబుల అమలుతో ఈ రాష్ట్రానికి ఏటా కనీసం రూ.8,000%-%10,000 కోట్ల వరకు లోటు తలెత్తే అవకాశం ఉందని ఆర్థిక నిపుణుల అంచనా. ఇదే సమయంలో, ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంటుంది. అప్పులపాలైన ఆ రాష్ట్రం కూడా జీఎస్టీ ఆదాయంపై 60% వరకు ఆధారపడుతోంది. కొత్త రేట్ల అమలుతో ఏటా రూ.6,000%-%7,000 కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని లెక్కలు చెబుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాలు తమ సామాజిక సంక్షేమ పథకాలను నడిపించడానికి కేంద్రం ఇచ్చే పరిహారం అత్యవసరమవుతుంది. లేకుంటే, బడ్జెట్ లోటు మరింత పెరిగి అభివృద్ధి వ్యయాలపై కోతలు తప్పవు. ఇంకా ఒక దీర్ఘకాలిక సమస్య ఏమిటంటే, జనాభా ఆధారంగా అమలు చేస్తున్న పన్ను పంపిణీ సూత్రం. జనాభా నియంత్రణలో విజయం సాధించిన దక్షిణ రాష్ట్రాలు, అదే కారణంగా పన్ను వాటాలో నష్టపోవాల్సి వస్తుందనే భయం కలిగిస్తోంది. ఇది సమతుల్యమైన విధానమా అనే ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. జీఎస్టీకి మౌలిక వాదన ఏమిటంటే, దీర్ఘకాలంలో వినియోగం పెరుగుతుందని, ఆర్థిక వ్యవస్థ సామర్థ్యం మెరుగుపడుతుందని, దాంతో పన్ను వసూళ్లు కూడా పెరుగుతాయని. కానీ ఇప్పటివరకు ప్రతి సారి రేట్ల తగ్గింపులు రాష్ట్రాల ఆదాయానికి నష్టమే కలిగించాయి. ఊహించినంత పన్ను వసూళ్ల పెరుగుదల కనిపించలేదు. అలాంటి పరిస్థితిలో కొత్త మార్పులు చేయాలంటే, ముందుగా నష్టానికి బలమైన పరిహార విధానం సిద్ధం కావాలి. భారత రాజ్యాంగం సూచిస్తున్న సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవించాలంటే, కేంద్రం రాష్ట్రాల డిమాండ్లను విస్మరించరాదు. రాష్ట్రాలకు నష్టపరిహారం కల్పించడం ఎటువంటి "కృప" కాదు, అది రాజ్యాంగబద్ధమైన బాధ్యత. రాష్ట్రాలను పక్కన పెట్టి జీఎస్టీని ముందుకు నడపడం, ఈ సంస్కరణపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. మొత్తం మీద, జీఎస్టీ ఒక పెద్ద ప్రయోగం. అది విజయవంతం కావాలంటే, రాష్ట్రాల ఆర్థిక భద్రతకు తగిన రక్షణలు తప్పనిసరి. పరిహారం లేకుండా ఈ సంస్కరణ నిలకడగా ఉండదు. కాబట్టి, కేంద్రం తన భుజాలపై ఉన్న బాధ్యతను మరువకుండా, రాష్ట్రాల డిమాండ్లకు తక్షణ ప్రతిస్పందన ఇవ్వాలి. ఇదే జీఎస్టీ భవిష్యత్తును నిర్ణయించే అసలైన పరీక్ష.

# అశాస్త్రీయమైన వర్గీకరణ వలన మాలలకు తీరని నష్టం

**తప్పుల తడక 99 జీవోను వెంటనే రద్దు చేయాలి**

**జాతీయ మాలమానాడు రాష్ట్ర ఉపాఅధ్యక్షులు కే. అనంతరాములు,జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తప్పుల తడకగా ఉన్న 99 జీవోను వెంటనే రద్దు చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే అనంత రాములు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చౌడపూర్ వెంకటేష్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ మాల మానాడు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు జీవో నెంబర్ 99 రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి మాల సామజిక వర్గానికి న్యాయం చేయాలనీ అన్నారు. అనిచివేస్తున్న తీరు జీవో 99 కు తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ జీవో 99 లో రద్దు చేయాలని ఎస్సీ,మాల, దాని అనుబంధ కులాలమైన మేము ఎస్సి, సి, లలో మెరుగైన ప్రయోజనం పొందిన కులం మంటూ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ.సి, వర్గీకరణ చేపట్టి మమ్మల్ని ఎస్సి. సి. కేటగిరిలో 3-లో 26 కులాలుగా పొందుపరిచారు. వాస్తవానికి సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం జనాభా లెక్క ప్రకారం శాస్త్రీయంగా ఆధారాలతో వర్గీకరణ జరగాలనీ ,ఇవి ఏమీ లేకుండా ఏకపక్షంగా వర్గీకరణ చేయడం చేశారని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ప్రకారం 3గ్రూపులుగా ఎస్సీ 1 గ్రూపుకు -15 కులాలు కేటాయించి ఒక శాతం,రిజర్వేషన్ను ఎస్సీ 2 గ్రూపుకు -18 కులాలు( మాదిగ 9 శాతం కేటాయించి) ఎస్సీ గ్రూపుకు -3( మాల)కు 26 కేటాయించి 5 శాతం,రిజర్వేషన్ కేటాయించినారు. ఈ అశాస్త్రీయమైన వర్గీకరణ వలన మాలలు తీవ్రంగా నష్టపోయారనీ అన్నారు. ఏప్రిల్14, 2025న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో నెంబర్ 99 ఎస్సీలలో రోస్టర్ విధానం ఉత్తర్వులు జారీ చేశారు. దాని ప్రకారం గతంలో రోస్టర్ పాయింట్లలో16 ఉన్న మాలలు ప్రస్తుతం22( మహిళ ) పాయింట్ కు మారడం అది కూడా మహిళ కావడంతో మాలలకు తీవ్రంగా ఇంజనీరింగ్, మెడికల్, పి, హెచ్, డి, ఇతర సీట్లలో అన్యాయం జరుగుతున్నది అట్టి రోస్టర్ విధానాన్ని 99 జీవోను రద్దు పరచి మాలలకు న్యాయం చేయాలని స్పీకర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి రాములు, జిల్లా కోశాధికారి బి. రత్నం, సలహాదారులు కావలి వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థ సమూల మార్పు కోసం అధ్యయనం







**విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** విద్యా వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమూల మార్పుల కోసం అధ్యయనం చేయడం జరుగుతుందని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. సోమవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి వికారాబాద్ లోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ , డైట్ కళాశాలలను కమిషన్ సభ్యులు పిఎల్. విశ్వేశ్వరరావు, డాక్టర్ చారుకొండ వెంకటేష్, జ్యోత్స్నా శివారెడ్డి లతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేసి మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది, విద్యార్థుల సంఖ్య పై ఆరా తీశారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ... ప్రభుత్వ కళాశాలలోని మౌలిక వసతులు, చేపట్టాల్సిన పనులపై ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలలోని మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు జిల్లా కమిషన్ సభ్యులతో కలిసి వచ్చామన్నారు. అధ్యాపకుల, విద్యార్థుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యలు కూడా తమ దృష్టికి వచ్చాయని అధ్యాపకుల సమస్యలను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కమిషన్ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) విద్యార్థులు తమకు ఇంగ్లీషు, ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందుబాటు లేవని, వసతి గృహ సదుపాయాలు కల్పించాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ పాఠ్యపుస్తకాల సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. డైట్ ఆవరణలో ఉన్న వసతి గృహంలో అన్ని మరమ్మత్తు పనులు చేపట్టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్వహించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పాఠశాల స్థాయి నుండి డిగ్రీ కళాశాల వరకు చేపట్టాల్సిన విద్యాబోధన విధానం, చేపట్టాల్సిన విధి విధానాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించారు. కమిషన్ చైర్మన్ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్, డీఈఓ రేణుకా దేవి, ప్రిన్సిపాల్ లు గీతా లక్ష్మీ పట్నాయక్, రామాచారి లు పాల్గొన్నారు.

# స్నేహ కల్చరల్ ఆర్ట్స్ అండ్ సేవా సంస్థ ఆధ్వర్య లో వ్యాసరచన పోటీ

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం జిల్లా రెబ్బెన మండలంలోని జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల యందు స్నేహ కల్చరల్ ఆర్ట్స్ అండ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారము ఉదయము 10 గంటల కు విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులు 8వ తరగతి 9వ తరగతి పదవ తరగతి తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు దాదాపు 50 మంది హాజరైనారు ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొన్న వారిలో మొదటి బహుమతి అగ్గు గంగన్న తండ్రి మల్లేష్ఇంగ్లీష్ మీడియం పదవ తరగతి గ్రామం ఎడవల్లి ద్వితీయ బహుమతి ఎం అభినవ్ తండ్రి దేవేందర్ ఇంద్రానగర్ పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం మూడవ బహుమతి సిహెచ్ రోజా తండ్రి శంకర్ పదవ తరగతి తెలుగు మీడియం కొండపల్లి మరియు కాన్సోలేషన్ బహుమతి కే అంజలి తండ్రి మనోహర్ పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం ఇంద్రనగర్ కె ప్రణీత తండ్రి రాజలింగు రెబ్బన పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం పై అందరూ బహుమతులు గెలుపొందడం జరిగింది వారికి రెబ్బన మండల ఎఫ్ ఆర్ ఓ శ్రీ కర్నే బానిష్ సంస్థ అధ్యక్షులు బూడిది గోపాలకృష్ణ ప్రధానోపాధ్యాయులు ఎం చరందాస్ రిటైర్డ్ ఉపాధ్యాయులు జి దత్తయ్య పాల్గొని బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీ కర్నే బాణేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత పిల్లలందరూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ వారి యొక్క తల్లిదండ్రులకు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరడం జరిగింది ప్రధానోపాధ్యాయులు చరణ్ సార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పర్యావరణ పరిరక్షణలో పాల్గొనాలని చెప్పడం జరిగింది అలాగే ఇలాంటి కార్యక్రమాలు అనేకం చేయాలని నిర్వాహకులు గోపాలకృష్ణ గారిని కోరడం జరిగింది మరియు వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్జిలుగా న్యతరి రాజేష్ తెలుగు స్కూల్ అసిస్టెంట్ మరియు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్ సార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి సహాయకులుగా దూడ రాజనర్సు బాబు పిడి సత్యనారాయణ కృష్ణ లక్ష్మీప్రసన్న మేడం అందరూ సహకరించడం జరిగింది వీరందరికీ గోపాలకృష్ణ ధన్యవాదాలు తెలియజేసుకోవడం జరిగింది







# ఓటర్ల జాబితా ముసాయిదా

**పోలింగ్ స్టేషన్ల జాబితా సమావేశం**

**ఎంపీడీవో ఎల్ భాస్కర్**




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మధ్యాహ్నం 12 గంటలకు మండల అభివృద్ధి అధికారిఎల్.భాస్కర్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయనైనది.ఈ సమావేశంలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ, స్థానిక సంస్థ ఎన్నికల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ముసాయిదా పోలింగ్ స్టేషన్లజాబితా గురించి తెలియజేస్తూ,ఇట్టి సమావేశం నందువివిధపార్టీలఅధ్యక్షులు,కార్యదర్శులు చేసిన పలు సూచనలను పరిశీలించి. అందులో చనిపోయిన వారి పేర్లను, వివాహమై వెళ్ళిన వారి పేర్లను, వృత్తిరీత్యా బయటకు వెళ్లే వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించవలసిందిగాకోరారు.

# కేవీబీవీ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రక్షిత ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. రక్తహీనత ఉన్న పిల్లలకు హెచ్.బి పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆరోగ్యంగానే ఉన్నారని వీరికి ఆరోగ్య బోధన, వ్యక్తిగత శుభ్రత గురించి డాక్టర్ చెప్పడం జరిగింది. దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీళ్లను తీసుకోవాలి, ఆహారం వేడిగా ఉన్నప్పుడు తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎస్ ఓ సంధ్య మాల, సూపర్వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్ పండరి, ఏఎన్ఎం కల్పన, త్రివేణి, ఆశలు సులోచన, స్వరూప, భారతి, నవ్య పాల్గొన్నారు.

# సిపి ప్రజావాణి కార్యక్రమంలో 11 ఫిర్యాదులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య 11 ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి వారి సమస్యల స్థితిని తెలిపి పరిష్కారానికి సూచనలుచేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని గౌరవనీయులు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి

# కిదీపారాధనదీపాంతలుఅందజేత





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి ఆలయంలో చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసి వేయడం జరిగింది. సోమవారం ఉదయం 6 గంటలకు ఆలయ అర్చకులు భద్రమయ్య సంప్రోక్షణ పూజ జరిపించి స్వామివారికి అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దూలం కుమార్ గౌడ్ శ్రీదేవి దంపతులు స్వామివారికి నిత్య దీపారాధన చేసే దీపాంతలు రూపాయలు 2500 ఆలయ అర్చకునికి అందించడం జరిగింది.ఆదంపతులకు ఆలయ అర్చకులు పూజా కార్యక్రమం నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మునగాల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్..**



**అక్షర విజేత:- మునగాల ( శ్రీనివాస్ గౌడ్) :** విజేత మునగాల:-కుటుంబ జీవితాలను హరిస్తున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని మునగాల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియపరిచారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు వద్దు - ఆరోగ్యం, జీవితం ముద్దు అనే అంశం పై ఆయన మాట్లాడుతూ. గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరగడం, విద్యార్థులు, యువత వాటి బారిన పడటం ఆందోళన కరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు జాగ్రత్తతో వ్యవహరించాలని. పేడ మార్గాల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల వల్ల యువత శరీరకంగానూ, మానసికంగాను తీవ్రంగా బలహీన పడిపోతారని. భవిష్యత్తు నాశనం అవుతుందని ఇటువంటి దురాలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు సరఫరా చేసిన, అమ్మిన, సేవించిన చట్టపరమైన శిక్షలకు గురవుతారని తెలిపారు. కేవలం యువత క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఒక కలగానే మిగిలిపోతుందని అన్నారు. ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నంత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రతి ఒక్కరూ మీ తల్లిదండ్రుల గురించి ఒకసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టూ ముడతాయని యువత గ్రహించాలని అన్నారు.

# కెరమెరిలో నకిలీ బంగారం కలకలం..

# రెండు లక్షల మోసం

**నకిలీ బంగారం కలకలం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలానికి చెందిన గిరిజన కుటుంబాన్ని నకిలీ బంగారం అంటగట్టి మోసం చేసిన గుర్తుతెలియని కేటుగాడు బాధితులకు నకిలీ బంగారం అంటగట్టి రెండు లక్షలతో ఉడాయించిన మోసగాడు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ చొరవతో కేరమేరీ పోలీసులును ఆలస్యంగా ఆశ్రయించిన బాధితులు తన వద్ద తవ్వకాల్లో దొరికిన పురాతన కాల బంగారం ఉందని ఫోను ద్వారా నెల రోజులపాటు బాధితులను ట్రాప్ చేసిన కేటుగాడు అసలు బంగారం కొంత చూపించి తరువాత కొద్ది రోజులకు తక్కువ ధరకే నకిలీ బంగారం అంటగట్టి 2,00,000 తీసుకొని మోసం చేసిన వైనం ఇలాంటి మోసగాళ్లు బారిన పడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేసిన జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ బంగారు దుకాణంలో పరీక్షించగా నకిలీ బంగారం అని తెలిసి కంగుతున్న బాధితులు తక్కువ ధరకే బంగారమని మీకు ఎవరైనా ఫోన్ చేస్తూ మిమ్మల్ని నమ్మబల్కుతుంటే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**ఈవారం 378 లబ్ధిదారులకు 3 కోట్ల 88 లక్షల రూపాయలు**

**ఎకౌంట్లో జమ**

**మెదడక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**అక్షరవిజేత,టేక్మాల్ :** టేక్మాల్ మండలంలో దన్నురా గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి నీ పరిశీలించారు. మండలంలో 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా వివిధ దశలలో పురోగతిలో ఉన్నవని తెలిపారు.త్వరితగతిన ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఒడి ఒడిగా బిల్లులు మంజూరు అవుతున్నాయి అని తొందరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వారంలో జిల్లా వ్యాప్తంగా ఈ వారం 378 లబ్ధిదారులకు గాను 3 కోట్ల 88 లక్షలు బిల్లులు జమ చేయడం జరిగింది అన్నారు.ఇల్లు బేస్పేట్ లెవెల్ కు వస్తే లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ మరొక లక్ష స్లాబ్ పూర్తి చేసుకుంటే రెండు లక్షలు, పరిపూర్ణంగా ఇల్లు పూర్తయిన పక్షంలో లక్ష రూపాయలు మొత్తం 05 లక్షలువిడతల వారీగా ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు ముందుగా అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా మెనూ అందించాలని అన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. హాజరు శాతం పెరగాలని ప్రతి ఒక్కరూ పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.

# మెదక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరు బేస్

**ఫీవర్ సర్వే పటిష్టంగా అమలు కావాలి మంత్రి**







**అక్షరవిజేత,టేక్మాల్ :** టేక్మాల్ మండలం ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహా సోమవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో పర్యటనలో భాగంగా ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ వివిధ వైద్యాధికారులు సిబ్బందితో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు ఆదర్శంగా ఉందని , నాణ్యమైన వైద్య సేవలు ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా హెల్త్ క్యాంపులు నిర్వహించుకుంటూ ఫీవర్ సర్వే పటిష్టంగా అమలు కావాలని సీ జనల్ వ్యాధులపై అప్రమత్తంగా వ్యవహరించాలని వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవ్య, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ హర్షిత, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు...

# ఏళ్ల రోడ్డు నిరీక్షణ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల నెరవేరుతుంది

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిబట్ల మున్సిపాలిటీ రాందాస్ పల్లిలో ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్డు పనులు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు సుజాత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... రాందాస్ పల్లి గ్రామస్తులకు గత 15 ఏండ్ల ఇబ్బందులకు తెరపడిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు కుతవేటు దూరంలో ఉన్న రాందాస్ పల్లి గ్రామానికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు చిన్నచూపు చూసి తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ రోడ్డు గుంతలు గుంతలుగా కంకర లేచి ద్విచక్ర వాహనాలు సైతం కింద పడ్డ సందర్భాలు ఉన్నాయి. రైతులు పొలందగ్గరకు వెళ్లాలన్న ఊపిరి



బిగపట్టుకొని వెళ్ళేవాళమని, గ్రామానికి చేసిన ఉన్నారు అంటు చేయని పనులను అభివృద్ధి అంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో మల్ రెడ్డి రంగారెడ్డి మరోసారి నిరూపించారని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని మరోసారి నిరూపించారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రోడ్డు కోసం ప్రత్యేకమైన చొరవ తీసుకొన్న రాందాస్ పల్లి మాజీ సర్పంచ్ ఏనుగు సుజాత శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు, రాజకీయ నాయకులు యువకులు వాదల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అనునిత్యం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో చింతపల్లి ప్రధాన కూడలి రోడ్ నుండి రాందాస్ పల్లి మీదుగా రోడ్డు పనులకు గాను మొత్తం 10 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు కాగా, అందులో భాగంగా రాందాస్ పల్లి లో సీసీ రోడ్డు 600 మీటర్లు గాను మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ బ్యాంక్ డైరెక్టర్ గుర్రం సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆర శ్రీనివాస్, చెరుకూరి బిక్షపతి, వంగూరి నరేష్ యాదవ్, దిలుకూరి జంగా రెడ్డి, వంగూరి నవీన్ యాదవ్, రోడ్డు పనులు పర్యవేక్షిస్తున్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దిగుమతులపై 50 శాతం పన్ను విధించాలి

కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ విడుదల చేసిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలి లిఆర్డీవో కార్యాలయం ముందు ఎస్ కే యం ఆధ్వర్యంలో ధర్నా

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పత్తి దిగుమతులపై 50 శాతం పన్ను విధించాలని, కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ విడుదల చేసిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మందాటి దేవర్ కుమార్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు పత్తి దిగుమతులపై 11 శాతం పన్ను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి దిగుమతులపై ఉన్న 11 శాతం ఉన్న పన్నును రద్దు చేయడం వల్ల రైతాంగాన్ని కష్టాల్లోకి నెట్టడమేనని అన్నారు. పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెట్ లో మద్దతు ధరలు లేక దళారులకు తమ ఉత్పత్తులను కారు చౌకగా అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా పెట్టిన పెట్టుబడులు చేతికి రాక దేశ రైతాంగం అప్పుల్లో కోరుక పోతుందని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి దేశ రైతాంగానికి అనుకూల విధానాలను






రూపొందించి అమలు చేస్తామని ప్రకటించిన మూడు రోజులకే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలకు లొంగి ఆగస్టు 19న పత్తి దిగుమతులపై ఉన్న 11శాతం సుంకాన్ని రద్దు చేస్తూ పెట్టుబడిదారి దేశాల దిగుమతులకు ఎర్ర తివాచి ఆహ్వానించడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించడం లేదన్నారు. పంట పెట్టుబడి పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామన్న కేంద్ర ప్రభుత్వం హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. రైతుల అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలన్నారు. సంవత్సరానికి ?200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలి 600 ఇవ్వాలన్నారు. పత్తి క్వింటాకు10,075 కనీస మద్దతు ధర నిర్ణయించి, నిర్ణయించిన ధర సేకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేయాలన్నారు. ఎరువుల సబ్సిడీల మందులు, సాగు యంత్రాలు, పనిముట్ల మీద వేసే పనులతో సహా అన్ని రకాల పనులను ఉపసంహరించుకోవాలన్నారు. ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులకు రక్షణ కల్పించాలన్నారు. రైతాంగానికి కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. కౌలు రైతులను చట్టపరంగా గుర్తించి వారికి వ్యవసాయ గత రుణాలు సౌకర్యం, ప్రకృతి వైపరీత్యాల పరిహారం చెల్లించి, ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు అందించే అన్ని రకాల సహాయ సహకారాలను కౌలు రైతులకు అందించాలన్నారు. మహిళా రైతులకు, పత్తి కూలీలకు ప్రత్యేక సహాయ పథకాలు రూపొందించి, పసుపు సెలవులు, ఆరోగ్యం, సమాన హక్కులు, కల్పించాలని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో వేణుమాధవ్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఏఐసీటియు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారపోయిన వెంకట యాదవ్, సి పి యం ఎస్ ఐ (ఆర్ ఎం ) రాష్ట్ర కార్యదర్శి చామకూర నరసయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొప్పుల రజిత, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి, వందిరి సత్యనారాయణ రెడ్డి,మేరెడ్డి కృష్ణారెడ్డి, మేకనబోయిన శేఖర్, చిట్టెంకి యాదగిరి, సైదులు, మల్లయ్య, కామల్ల లింగయ్య, రాములు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి









రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

వచ్చే జూన్ మాసంలోగా మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి.

గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దు.

మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతి పై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం:-** అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మున్నేరు వరదల నుండి నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. 690 కోట్ల తో మున్నేరుకు ఇరువైపులా 17 కి.మీ. మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గాను ఇప్పటివరకు 6.4 కి.మీ. మేర పనులు పూర్తయినట్లు తెలిపారు. మిగులు భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇరువైపులా పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దని, వచ్చే జూన్ లోపే నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. 180 కోట్లతో చేపడుతున్న పనులు ఇప్పటివరకు 53 శాతం పూర్తయినట్లు తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం మార్చి లోపల పూర్తి అవ్వాల్సి ఉందని, వర్షాల కారణంగా వచ్చే నెల నెలాఖరుకు పూర్తి అవుతున్నట్లు మంత్రి అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖమ్మం ఖిలా పై నిర్మిస్తున్న రోప్ వే కు భూ సేకరణ పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 29 కోట్లతో చేపడుతున్న రోప్ వే సివిల్ పనులు నెలాఖరుకు ప్రారంభించి, వచ్చే జూలై నాటికి అగ్రిమెంట్ ప్రకారం మొత్తం పూర్తి చేయాలన్నారు.ఖిలా పై చేపట్టాల్సిన పనుల గురించి ప్రణాళిక చేయాలన్నారు. ఖిలా కు రోడ్ కనెక్టివిటీ విస్తరణ కు చర్యలు చేపట్టాలన్నారు. నగరం చుట్టూ జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిపై ధంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరు పై బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు. కలకత్తా, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ లో సగ భాగం ప్రాంతాలకు ఖమ్మం గుండానే రాకపోకలు ఉంటాయన్నారు. నగరం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నగరంలోకి రాకుండానే ఆయా గమ్యస్థానాలకు వెళ్తారని, నగరంలో ట్రాఫిక్ సమస్య ఉండదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కళాశాల, స్వామి నారాయణ్ స్కూల్ లు త్వరలో అందుబాటులోకి వస్తాయని మంత్రి అన్నారు. ఈ సమీక్ష లో ఇరిగేషన్ ఎస్ఇ ఏ. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 69వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలు




**అక్షర విజేత ,గణపురం:** గణపురంమండల కేంద్రంలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి వ్యాయామ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు 69వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలు నిర్వహణ అదేవిధంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులనుఎంపిక ప్రక్రియ10.09.2025 నజిల్లా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గణపురం నందు అండర్-14,అండర్-17 విభాగంలో కబడ్డీ ,ఖో ఖో, వాలీబాల్ క్రీడల యందు బాల,బాలికలకు పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రీడలకు వ్యాయామ ఉపాధ్యాయులు తమ పాఠశాలలో నుండి క్రీడాకారులను తీసుకువచ్చి టోర్నమెంట్ ని విజయవంతం చెయ్యగలరని. ఈ క్రీడలో పాల్గొనే క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఈ క్రీడలు ఉదయం 9 గంటలనుండి గణపురం మండలంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించ బడుతుందని, మండల విద్యాధికారి ఊరుకొండ ఉప్పలయ్య మండల కన్వీనర్ తెలిపారు.

## జిల్లా స్థాయి, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ ఊట్కూర్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో , మండల ఎంఈఓ మాధవి అధ్యక్షతలో జిల్లా మరియు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రపంచంలోనే అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, ఉత్తమమైన సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల సేవలు ఎంతో గొప్పవని తెలపడం జరిగింది. మండలంలోని పాఠశాలలో చక్కని విద్యా బోధన చేస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ, అన్ని రంగాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నటువంటి ఉపాధ్యాయులకు అవార్డులు అందించి సన్మానించడం జరుగుతుందని ఎంఈఓ మాధవి మేడం తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు అయినటువంటి జెడ్‌పిఎం అనూరాధ, రమేష్, నాగేందర్ , ఎండి గౌస్ , ప్రతిభ, ను మరియు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైనటువంటి జ్యోతిర్మ, బన్సీష్ , పుష్పీరాజ్, భ్రమరాంబ, మునీరుద్దీన్, శిరీష, శశిరేఖ, కల్పన, సుజాత, విక్టర్ పాల్,ను ఘనంగా శాలువాలు మరియు మెమొంటోలతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్ కుసుమ, సత్యనారాయణ, ఎసెస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ ,గోపాల్ , పి ఆర్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు గోవర్ధన్ , నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరసింగప్ప, శ్రీనివాస్, చంద్రశేఖర్, గుర్నాథ్, నవీన్, సంతోష్, శివరాజ్, బాలు, మరియు సిఆర్పిలు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది...

## 13న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలి

నిజామాబాద్ పోలీస్ కమిషనర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలు అనేకం తమ న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, తక్కువ ఖర్చులో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 13 నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని న్యాయ స్థానాల్లో పెండింగ్ లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి, పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి: ఎంపిడివో మామడ



**అక్షరవిజేత మామడ :** జడ్పీటిసి /ఎంపిటిసిల ఓటర్ జాబితా ఇప్పటికే ప్రదర్శించామని ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని మామడ ఎంపిడివో వెల్మ సుశీల్ రెడ్డి అన్నారు. సోమవారం మామడ మండల పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఈ జాబితాపై అభ్యంతరాలను ఈ నెల 9 వరకు స్వీకరించి తుది జాబితాను ఈ నెల 10న ఫొటోలతో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇందులో ఆయా పార్టీల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 83 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యల వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో శానిటేషన్ పై దృష్టి సారించాలని, తప్పని సరిగా మండలాల్లో స్కూల్స్, రెసిడెన్షియల్ లో విద్యార్థులకు పెట్టె మధ్యాహ్న భోజనాలను పరిశీలించాలని , దే%శ% గ్య ,మలేరియా జ్వరాలు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు అందరు సమయ పాలన పాటించాలని , ప్రతి సోమవారము జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పనులపై వెళ్ళే అధికారులు ముందుగా పర్మిషన్ తీసుకోవాలని, అధికారి పర్మిషన్ తీసుకుంటే సెకండ్ లెవల్ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ భవన నిర్మాణానికి కృషి చేస్తా

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రగతినగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన వరల్డ్ ఫిజియోథెరపీ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యా. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఆధునిక జీవన శైలిలో ఫిజియోథెరపీ అత్యంత అవసరమైన వైద్య సేవగా మారిందన్నారు. ఫిజియోథెరపిస్టులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. 2025, ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం యొక్క థీమ్ "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం, ఇది బలహీనత, పడిపోవడాన్ని నివారించడంపై ప్రత్యేక దృష్టి పెడుతుందని దీని చేరే దిశగా మరింత సేవలు అందించాలని అన్నారు. ఫిజియోథెరపీ దశ్లర్లను %ఱ% విద్యార్థుల కార్యకలాపాలను మరింత ప్రోత్సహించే దిశగా ఇందూర్ నగరంలో సొంత భవనానికి తన వంతు సహకారం అందిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ జి.శివ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి ప్రమోద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి సందీప్ కుమార్, డా. ఎం.కీర్తి, డా. అశ్విని జోషి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఫిజియోథెరపీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా చెరుకు సంజీవ్ నియామకం



**అక్షర విజేత:చిగురుమామిడి :** తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి చిగురుమామిడి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన చెరుకు సంజీవ్ ముదిరాజ్ ను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులను అందజేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కనవేని మహేందర్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు కూనమ్మల మహేందర్ ముదిరాజ్,రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనవేని శ్రీనివాస్,జిల్లా కార్యవర్గం హాజరై పద్మనాయక కళ్యాణ మండపం లో ఈనెల 10న జరిగే ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ లను ఆవిష్కరించారు.అనంతరం మండల అధ్యక్షులుగా నియామకమైన చెరుకు సంజీవ్ మాట్లాడుతూ ముదిరాజుల హక్కులు సాధించే దిశగా తన వంతు ఈ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ద్వారా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పురం రాజేశం, వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ చొప్పదండి, జిల్లా కార్యదర్శి బాలంకి మల్లేష్, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రవీందర్ ముదిరాజ్,శాల్ల శేఖర్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి రమేష్, సంఘాల అధ్యక్షులు చిరంజీవి, గూళ్ల కనకయ్య , ఇంద్రా నారాయణ, జెట్టి తిరుపతి, మండల అధ్యక్షులు పెసర రాజేష్ ,ఇందుర్తి సెక్రటరీ కోన కృష్ణంరాజు కూన మత్తయ్య సీనియర్ నాయకులు భీమర లక్ష్మణ్, మధుకర్,కాంగ్రెస్ నాయకులు పిల్లి కొమురయ్య, నాయకులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో లడ్డు వేలం 25,01,116కి ఒగ్గు సాయికిరణ్ యాదవ్ సొంతం





**అక్షర విజేత పటాన్ చెరువు :** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో నందారం యువసేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డు వేలం ఘనంగా జరిగింది. ఈ సారి జరిగిన పోటీపోటీ లడ్డువేలంలో రికార్డు స్థాయిలో ?25,01,116కి లడ్డును సంసిద్ధి గ్రూప్ సీఈఓ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ కైవసం చేసుకున్నారు. లడ్డును అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఒగ్గు సాయికిరణ్ స్వీకరించారు. ఈ సందర్భంగా నరసింహా గౌడ్ మాట్లాడుతూ 36 ఏళ్లుగా గణనాథుడి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం. ఈసారి లడ్డు రికార్డు స్థాయిలో అమ్ముడవడం గణనాథుడి కరుణ అని అన్నారు. లడ్డు కైవసం చేసుకున్న ఒగ్గు సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ మూడేళ్లుగా లడ్డు కొనే ఆరాటం నెరవేరింది. ఈసారి ఎలాగైనా లడ్డు దక్కించుకోవాలని సంకల్పంతో వచ్చి, రికార్డు స్థాయిలో లడ్డు సాధించడం సంతోషంగా ఉంది అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నందారం యువసేన సభ్యులు, స్థానిక నాయకులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని వైభవంగా మార్చారు.

# గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం





**అక్షర విజేత పటాన్చెరు :** టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ప్రణాళికలు రూపొందించారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ నెల 15 తేదీన కామారెడ్డిలో నిర్వహించనున్న బీసీ సభ, ఓట్ చోరీ, గద్దీ చోడ్ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేసేలా ప్లాన్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ఎన్నికై సంవత్సరం పూర్తైన సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్‌లు, అనుబంధ సంఘాల చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, జై బాపు %-% జై భీమ్ %-% జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ పరిశీలకులు, అధికార ప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు..





సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం

25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం..

మత్తు పదార్థాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి..

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి ప్రథమ ప్రాధాన్యత..

ఎడ్యుకేషనల్ హబ్ గా పటాన్చెరు..

భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులది

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు

100 మంది ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**అక్షర విజేత పటాన్చెరువు :** నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురు పూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆయన అభినంది.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ఎస్పీ పరితోష్ పంకజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. తన తండ్రి ఒక ఉపాధ్యాయుడని.. సమాజంలో ఒక విద్యార్థి పౌరుడుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను.. ఉత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ప్రశంసించారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల వినియోగం ఒక జటిల సమస్యగా మారిందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి మత్తుమదార్థాలు వాడకం వల్ల కలిగే అనార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి నెల సైబర్ క్రైమ్ లు ఎక్కువ సంఖ్యలో నమోదు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకుల ఓటీపీలు, డిజిటల్ అరెస్టులు, స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాలు లక్షల రూపాయలు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఎవరైనా ఇలాంటి పేర్లతో ఫోన్లు చేస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని.. వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి పటాన్చెరులో పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు తీర్చిదిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య మూలంగా.. అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు బోధించాలని, క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలో, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసి బడుగు బలహీన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారని అన్నారు. అనంతరం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ నేతృతంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున నగదు పారితోషకాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రభాకర్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, మాజీ జెడ్పిటిసి లు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్,, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్, ఎంఈఓ లు పీపీ రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమ దోపిడిని నిర్మూలించాలి.. సి ఐ టి యు

చాలీచాలని వేతనాలతో బ్రతుకీడుస్తున్న కార్మికులు

కార్మికులకు వారంతాపు సెలవులు ప్రకటించాలి

పెండింగ్ వేతనాలను తక్షణం చెల్లించాలి

ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ప్రదర్శన

కార్మికవేత్తనాలను వెంటనే విడుదల చేయాలని

సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ ,మద్దాల ప్రభాకర్ రావు డిమాండ్




**అక్షర విజేత ఎర్రుపాలెం:** కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ అరకొర జీతాలు చెల్లిస్తూ కార్మికుల జీవితాలతో ప్రభుత్వాలు గారడీలు చేయిస్తున్నాయని సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ మద్దాల ప్రభాకర్ రావు మండిపడ్డారు. స్థానిక మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామి శెట్టి పుల్లయ్య భవనంలో గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం మండల మహాసభ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికంగా మండల అధ్యక్షులు గంతాల నాగేశ్వరావు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. గతంలో విద్యుత్తు పోరాటంలో అసువులు బాసిన అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రైతు సంఘ జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య పూల మాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టిచాకి చేయించుకుంటున్నారని అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన చెందారు.అరకొర జీతాలు కూడా సకాలంలో ఇవ్వకుండా రెండు మూడు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారాలతో సహా నెలకు 30 రోజులు పని చేస్తున్నారని ప్రతి ఆదివారం వేతనంతో కూడిన సెలవులు ప్రకటించాలని, శ్రమ దోపిడికి గురవుతున్న కార్మికులను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.సిఐటియు నాయకులు మద్దాల,హుస్సేన్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని వ్యాఖ్యానించారు.గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల ఐదవ తేదీ లోగా జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.కార్మికులకు దుస్తులు,సబ్బులు, బూట్లు తదితర వస్తువులను అందించాలని సంవత్సరానికి రెండు జతలు బట్టలు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సదుపాయం కూడా కల్పించాలన్నారు.అనంతరం మండల గ్రామ పంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక.10 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా గంతాలనాగేశ్వరావు, కలపాల కూడా రవీంద్రను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.తదనంతరం రామిశెట్టి పుల్లయ్య భవనం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి ఎంపీడీవో బి సురేందర్,ఎంపీఓ గంధం శ్రీలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సగ్గుర్తి సంజీవరావు,ఆంగోతు వెంకటేశ్వర్లు,నాగులువంచ వెంకట్రామయ్య,దూదిగం శ్రీనివాసరావు,పెద్ద మల్ల శ్రీనివాసరావు,బొక్క నాగేశ్వరరావు,ఎస్ గోపాల్ రావు,మల్లేశ్వరి,ప్రభాకర్ రావు, సూరిబాబు,బాజీ,రాంబాబు, రాజేష్,లాలు,లక్ష్మీనారాయణ, రామకృష్ణ,నాగేశ్వరరావు, తదితర కార్మికులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయునికి హృదయపూర్వక స్వాగతం...



**అక్షరవిజేత మామడ:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పొన్కల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైస అరవింద్ కు ఘన స్వాగతం లభించింది. సోమవారం పాఠశాలకు చేరుకున్న ఆయనకు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, విద్యాభివృద్ధి కమిటీ సభ్యులు బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## 71వ పుట్టినరోజు సందర్బంగా పెన్షనర్స్ సేవాసదనం నిర్మాణ నిధికి రూ. 21,116 అందజేత...





**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ సేవాసదనం మొదటి అంతస్తు నిర్మాణ నిధికి సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి తన 71వ పుట్టినరోజు కార్యవర్గం సభ్యుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు సేవాసదనం నిర్మాణ నిధికి గతంలో రూ. 16,116 అందజేసినారు. తిరిగి 71వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం రూ. 5,000 అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ,కోశాధికారి పంగునూరు లింగయ్య అందజేసినారు. చంద్రమౌళి మాట్లాడుతూ మా సంఘం కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు, సభ్యులు నాపై చూపిన ప్రేమకు నేను రుణపడి వుంటాను, కార్యదర్శిగా నాకు అవకాశం ఇచ్చిన అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. సహా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఆకులపల్లి ఐజాక్ మాట్లాడుతూ మా కార్యదర్శి శ్రమ అనక, విసుగు అనక ప్రతి సందర్భంలో, ప్రతి పనిలో నేను సహితం అంటూ పాలుగొంటూ విజయవంతం చేయుటలో ముందుంటాడు అన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శులు మహమ్మద్ యూసుఫ్ షరీఫ్,పడమటి వసంతకుమారి వారి సేవలను కొనియాడినారు. మిత్రుడు లక్ష్మీనారాయణ చక్కటి కవితను వ్రాసి చదివి వినిపించినారు.ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి,కార్యవర్గ సభ్యులు మోటమర్రి పురుషోత్తం, మునిని వీరయ్య, గుమ్మడవల్లి కోటయ్య, ప్రభాకర్, తాడూరు సత్యం, లక్ష్మీనారాయణ, అస్సం పాండరయ్య, అలంపల్లి శ్రీనివాసులు,అంజయ్య, రెడ్డి రాములు, కోర్వి లక్ష్మయ్య, బొల్లెద్దు లక్ష్మయ్య, రెడ్డి రాములు, సుభాషిని మెడివిజన్ ఖలీలు కే. ల్. న్ చారి తదితరులు పాలుగోని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీ, ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దహనం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు లు లంబాడీల హక్కులను కాలరాసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ జిల్లా అధ్యక్షులు బాబురావు నాయక్ ఆరోపించారు. నడ్తోవారి కుట్రలో భాగంగానే హైకోర్టు, సుప్రీంకోర్టులో ఎస్సీ జాబితాల నుండి లంబాడీల రిజర్వేషన్ ను తొలగించాలని పిటీషన్ వేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చౌహాన్ బాబు రామ్ నాయక్ వెల్లడించారు. ఇందుకు నిరసనగా జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో ఆ ఇద్దరి దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లంబాడీలను ఎస్సీ జాబితాలో ఉంచాలని రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను కాలరాసేందుకు వారు కుట్రలు పన్ని తమ రిజర్వేషన్లను దక్కకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు. వెంటనే వారు తమ లంబాడి జాతికి క్షమాపణ చెప్పి పిటిషన్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలతో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకొని వారిద్దరినీ వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి తెల్లం వెంకట్ రావు శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కోర్ర గంగాధర్ నాయక్, విట్టల నాయక్ జాయింట్ సెక్రటరి బలరాం నాయక్, సెక్రటరీ, భీమ్లా నాయక్ వైస్ ప్రెసిడెంట్, ఏ దేవుసింగ్ జాయింట్ సెక్రటరీ, దారావత్ గోపాల్ నాయక్ యూత్ అధ్యక్షులు , గిరిజన విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్ నాయక్, కొర్ర బంతి నాయక్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, బాధవత్ రాజు నాయక్ ఆర్మూర్ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గజన్ లాల్ నాయక్, వర్ని మండల జీవీఎస్ అధ్యక్షులు గుగ్లోత్ రాజేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, నరేష్ నాయక్ తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.


## జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన మధిర ప్రెస్ క్లబ్ కమిటీ



**అక్షరవిజేత, మధిర :** మధిర నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కమిటీ సోమవారం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డిపిఆర్ఓ ఎస్ ఏ గౌస్ ని ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల పలు సమస్యలపై డిపిఆర్ఓ తో చర్చించారు. ప్రధాన ఛానల్లో ప్రధాన పత్రికల వివరాలు పై వివరణ కోరారు. డి పి ఆర్ ఓ ని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి అర్జున్, ఉప కోశాధికారి శ్రీధర్, సహాయ కార్యదర్శిలు వాసు, బాణాల శంకరాచారి, మరియు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి పాఠశాలలో ఘనంగా గ్రీన్ కలర్ డే వేడుకలు

పచ్చదనం ప్రాధాన్యాన్ని చాటిన గ్రీన్ కలర్ డే నిర్వహణ




**అక్షరవిజేత మధిర :** స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో ఈరోజు గ్రీన్ కలర్ డే ఘనంగా నిర్వహించారు. పచ్చటి పొలాల మధ్యలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నటువంటి శ్రీనిధి విద్యాలయం లో, సోమవారం రోజు విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి పచ్చదనం ప్రాధాన్యాన్ని ప్రతిబింబించారు. పాఠశాల ప్రాంగణం చిన్నారుల ఉత్సాహంతో కళకళలాడింది.ఈ సందర్భంగా విద్యార్థులు ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, ప్రకృతి ఆధారిత వస్తువులు, ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఆకుపచ్చ రంగు జీవనానికి ప్రతీకగా, పర్యావరణ పరిరక్షణలో దీనిద్వారా తీసుకురావలసిన చైతన్యంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి.అంజన్ బాబు మాట్లాడుతూ పచ్చదనం మన జీవితానికి ఆధారం. పిల్లలలో చిన్నప్పటి నుంచి ప్రకృతి పట్ల ప్రేమ కలిగితేనే సుసంపన్నమైన జీవన విధానానికి అలవాటు పడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్. చందు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్డి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ మనోజ్ కువినతి పత్రం అందించిన వ్యవసాయ కార్మికులు



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమితి ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు సబ్ కలెక్టర్ మనోజ్ కి వినతి పత్రం సమర్పించారు.వినతి పత్రంలో ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలి, రోజుకు కనీసం 700 రూపాయల కూలి ఇవ్వాలి, సామాజిక పెన్షన్లు పెంచాలి, భూమి పట్టాలు, ఇంద్రమ్మ మంజూరు ఇళ్ళను వెంటనే అందజేయాలని ముఖ్యంగా పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యలకు తక్షణ పరిష్కారం కోరారు.ఈ కార్యక్రమంలో అక్క పెల్లి బాపు, గుండా చంద్ర మాణిక్యం, కొండు బానేష్, ఆడెపు రాజమౌళి, బొంతల లక్ష్మీనారాయణ, చిప్ప నరసయ్య, కొంకుల రాజేష్, బొల్లం తిలక్ అంబేద్కర్, రత్నం రాజం

# హెచ్ఎమ్‌డీఏ భూములపై ఆక్రమణల పర్వం



**అక్షర విజేత, దుండిగల్ :-** మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దొమ్మరా పోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 308/1లో హెచ్ఎమ్‌డీఏ పరిధికి చెందిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా షెడ్డు నిర్మాణం జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి షెడ్డు వేసి వాణిజ్య ప్రయోజనాలకు వినియోగిస్తున్నారని సమాచారం.ప్రజల ఫిర్యాదులపై అధికారులు సర్వే నిర్వహించి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములను కాపాడి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.హెచ్ఎమ్‌డీఏ, రెవిన్యూ అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది.విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కనే నిర్మించిన ఈ తాత్కాలిక షెడ్డు ప్రజలకు ప్రమాదకరంగా మారే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ స్తంభాలు, హైటెన్షన్ వైర్లు సమీపంలో ఉండడంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. అంతేకాకుండా, ఈ అక్రమ పక్కనే భారత్ పెట్రోలియం పెట్రోల్ బంక్ ఉంది నిర్మాణం ఉంది విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు విమర్శిస్తున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ అక్రమ షెడ్డు నిర్మాణాన్ని తక్షణమే తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమ హెూర్డింగ్‌లు తొలగించాలి’



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి,మున్సిపాలిటీలో ప్రభుత్వం భూముల్లో అనుమతి లేకుండా అక్రమ హెూర్డింగ్‌లు పెరుగుతున్నాయి. వీటిని తక్షణమే తొలగించాల్సిన అవసరం ఉందని న్యాయవాది రాకేష్ డిమాండ్ చేశారు. గత సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ సమావేశానికి ఆయన ప్రత్యేక ఫిర్యాదు చేయగా, మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా స్థలాలపై హెూర్డింగ్‌లు నిర్మించడాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు.మున్సిపల్ అధికారులు ఇప్పటివరకూ ఈ అక్రమ హెూర్డింగ్‌లను పూర్తిగా తొలగించడంలో తలపడలేదని తెలిపారు. నగర పరిధిలో అభివృద్ధి క్రమంగా జరుగుతుండగా, అక్రమ హెూర్డింగ్‌ల నిర్మాణం వలన శ్రమించి గల ప్రజలకు భూమి విషయంలో అసౌకర్యాలు కలుగుతున్నాయి. మున్సిపల్ చట్టాలను కచ్చితంగా పాటిస్తూ, ప్రజల భద్రత, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అక్రమ హెూర్డింగ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన జోరుగా తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఈ అంశంపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.

# బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా గోపిడి స్రవంతి రెడ్డి



**అక్షర విజేత , నిజామాబాద్ ప్రతినిధి :** తనను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు కి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర నాయకత్వం తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు, భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు, నా శాయాశక్తులా మరింత చిత్తశుద్ధితో పని చేస్తానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి తెలిపారు.

# ఇల్లందుఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## మల్లి బాబు యాదవ్

ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న మల్లి బాబు యాదవ్





**అక్షర విజేత కామేపల్లి:-** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మ దిన%శీ% ను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులుతో భారీ ఎత్తున ఇల్లందు క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని ఎమ్మెల్యేకు, సతీమణి లక్ష్మి గారికి శాలువా కప్పి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో పండుగలాగా సంబరం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్యేగా రెండుసార్లు, జడ్పీ చైర్మన్ గా, వివాదరహితుడుగా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మా అన్న కనకయ్యకు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవత సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని, ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని, ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు సోదర భావంతో లక్ష్మీ మాకు అన్నదండలుగా ఉంటున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, సేలం పుల్లయ్య బాధావత్ నాగరాజు గుగులోతు రవి మేకలఇల్లందుఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లి బాబు యాదవ్

# ముత్యాల చెరువు (రిజర్వాయర్) పునర్ నిర్మాణం చేయకూడదని రూరల్ ఎమ్మెల్యే కు వినతి

## భూగర్భ జలాల సంరక్షిస్తామని ఎమ్మెల్యే భరోసా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గత నెల 28న భారీ వర్షాల కారణంగా హొన్నాజీపేట్ గ్రామ శివారులో ఉన్న ముత్యాల చెరువు (రిజర్వాయర్) తెగిపోవడం జరిగిన విషయం తెలిసిందే. ఈ ముత్యాల చెరును పునర్నిర్మానం చేయవద్దని చెరువు కింద ఉన్న గ్రామల ప్రజలు సోమవారం రోజున నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భారీ వర్షాలతో ముత్యాల చెరువు తెగిపోవడంతో బీరప్ప తాండ, మద్దుల తండా, వాడి, సీతాయిపేట్ తండా, సీతాయిపేట్, కొండూరు, వాల్గొట్, భీమ్గల్, గ్రామాలకు ఈ ముత్యాల చెరువు ఉండడం వలన చాలా నష్టం జరిగిందని, పంట నష్టం, ఆస్తి నష్టం, పశువుల ప్రాణ నష్టం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వివరించారు. అలాగే ఇల్లు కూలిపోవడం, కరెంటు మోటార్లు ధ్వంసం కావడం, రోడ్డు ధ్వంసం కావడం, వంటివి జరిగినవన్నీ, పంట పొలాలు మళ్లీ సాగులోకి రాకుండా మారాయని, వివిధ గ్రామాల కమిటీలు, వివిధ గ్రామాల ప్రజలు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి తెలిపారు. ఈ రిజర్వాయర్ వల్ల అన్ని గ్రామాలకు తీవ్ర నష్టదాయకంగా ఉందని, అందువల్ల నిర్మాణం చేయవద్దని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి విన్నవించుకున్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ముత్యాల చెరువును పునః నిర్మాణం చేయడమా లేదా ఆపివేయడమా అనేది ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లతో రివ్యూ చేసి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. ముత్యాల చెరువుకు మత్తడి నిర్మించి హొన్నాజీపేట్ చెరువులు నిండేలా ముత్యాల చెరువు కింద చెక్ డ్యాంలు కట్టి, వాటర్ ప్రెషర్ తగ్గేలా చేస్తామని దీంతో గ్రౌండ్ వాటర్ కూడా పెరుగుతుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వినతి పత్రం అందజేసిన వారిలో వాడి, బీరప్ప తాండ, మద్దుల తండా, సీతాయిపేట్ తండా, సీతాయిపేట్, కొండూరు, వాల్గొట్ ల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కొత్త వెంకట్ రెడ్డి, గంగారెడ్డి, భాస్కర్, కొండూరు రమేష్, దండు నర్సయ్య, గజ్జల సంతోష్, లింగాపురం సాయిలు, సతీష్, చిన్న వాల్గొట్ విడిసి చైర్మన్ గంగారెడ్డి, కర్క రమేష్, కాటం నర్సయ్య, రవీందర్, గంగ మోహన్, సాయి కిరణ్, గంగాధర్, రామచందర్, గజ్జల రమేష్, ముస్తఫా, శివ లింగం, నవీన్ రెడ్డి తదితర గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలకు దక్కిన రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టు







## ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంబరం!

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సొంత ఇంటి కలలను నిజం చేస్తూ, రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టు విజయవంతంగా ఉద్యోగ సంఘాల హౌస్ బిల్డింగ్ సొసైటీకి దక్కింది. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ను బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు. ఈ ప్రాజెక్టును దక్కించుకోవడానికి ఖమ్మంలోని వ్యాపారవేత్తలు ముమ్మర ప్రయత్నాలు చేయడంతో తీవ్రమైన పోటీ ఏర్పడటంతో ఉద్యోగులు ఆందోళన గురయ్యారు కానీ వ్యాపారవేత్తలతో సామరస్యంగా చర్చలు జరిపి ఈ ప్రాజెక్టును దక్కించుకోవడంతో ఉద్యోగులు సంబరాలతో మునిగితేలారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని, ఆనందోత్సాహాలతో ఈ విజయాన్ని జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు నాయకత్వంలో, ఈ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు గర్వపడేలా రూపొందుతోంది.ఈ సందర్భంగా, ఖమ్మం జిల్లా వ్యాపారవేత్తలు సానుకూలంగా సహకరించినందుకు ఏలూరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రాజెక్టు విశేషాలు:** ఎనిమిది టవర్ల సముదాయంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్, నాన్-గెజిటెడ్, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, బ్యాంక్, ఎల్ఐసి, సింగరేణి, కేటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులందరికీ కేటాయింపు.

**ఆధునిక సౌకర్యాలు**

క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ థియేటర్. సరసమైన ధర చదరపు అడుగు కేవలం రూ.2500/-కే! అనూహ్య స్పందన.ఇప్పటికే 250 మంది ఉద్యోగులు ఎన్రోల్మెంట్ చేసుకున్నారు. టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లిశ్రీనివాసరావుమాట్లాడుతూ, “ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా మధ్యతరగతి ఉద్యోగుల సొంత ఇంటి కలలను నెరవేర్చే గొప్ప అవకాశం. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల కమ్యూనిటీకి ఆదర్శంగా నిలిచేలా ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేస్తాము అని తెలిపారు. శ్రీ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, “ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలకు దక్కిందని ఖమ్మం జిల్లా వ్యాపారవేత్తలు ఈ ప్రాజెక్టుకు సానుకూలంగా సహకరించినందుకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఉద్యోగులు, వ్యాపారుల మధ్య సౌహార్ద సంబంధాలు కొనసాగాలని కోరుకుంటున్నాము,” అని అన్నారు. ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా ఉద్యోగులకు స్థిరమైన నివాస సౌకర్యం కల్పించే లక్ష్యంతో రూపొందించబడి ఉద్యోగుల కలలు నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టా కిషోర్,డా. పి విజయ్ కుమార్, టి ఎన్ జి వో జిల్లా సెక్రటరీ కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వెంకన్న,రాష్ట్ర కార్యదర్శులు జైపాల్,బాలకృష్ణ, టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ,వేలాద్రి,ఎంపీడీఓ సంఘ అధ్యక్షులు మల్లెల రవి, ఖమ్మం నగర అధ్యక్షులు ప్రభాకరాచారి టి ఎన్ జి ఓ కార్యవర్గం, టీజీవో కార్యవర్గం, ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు , లలితకుమారి,మృదుల,ఆంజనేయులు,సుధాకర్,రుక్మారావు,తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రైతులకు యూరియా పంపిణీ లో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నీ నిరసిస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా మొత్తం 12 లక్షల మెట్రిక్ టన్నులు గాను 6 లక్షల మెట్రిక్ టన్నులు ఇచ్చి మొత్తం యూరియా ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తుందన్నారు . ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవిందర్, డీసీసీ అదికార ప్రతినిథి ఐరేడ్డి సత్యనారయణ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరక్టర్ లు యం.డి కుతుబుద్దిన్,బోడిగే పర్షరాములు ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మిట్టపెల్లీ ఆదర్శ్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పోలు స్వప్న,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, ఎస్సీ సేల్ మండల అధ్యక్షులు అందే మేకల పర్షరాములు, మండల షోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్, మండల ఉపాధ్యక్షులు అందే సురేష్, ఠాకుర్ నరేందర్ సింగ్,ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షులు నరేందర్ సింగ్ గట్టు ప్రశాంత్, ఉపాధ్యక్షులు పోటు మల్లారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు వంగర మల్లేశం, గజ్జెల రాములు, కవ్వంపెల్లి సంజీవ్, భగవాన్ ప్రసాద్, బొమ్మగని వేంకటేశ్వర్లుగౌడ్ దేవేందర్ రెడ్డి గ్రామ అధ్యక్షులు వంగ కనకయ్య, పూదరి వేణు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, తెలు వెంకన్న నరలా రాజయ్య,గాదేపక సునీల్ ఎలగందుల లక్ష్మణ్ పీచుమల్లారెడ్డి .తాజా మాజీ ప్రజప్రతినిధులు శ్రిమూర్తి రమేష్ సుద్దాల ప్రవీణ్,మండల నాయకులు దీలిప్ సింగ్,బోయినీ వంశీ వోరుగుల ఐలయ్య, యువజన నాయకులు బోయిని ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# శ్రీవిద్య పాఠశాలలో ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేత



**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో సోమవారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఎల్ కె జీ నుండి 5వ తరగతి విద్యార్థుల వరకు ఈ పోటీలో పాల్గొన్నారు. యల్ కే జీ లో యశస్విన్,శ్యామ్ సుందర్, సాన్వి, యూకేజీలో సింధుజ, అదునాన్, తేజస్విన్, ఒకటవ తరగతిలో మాధవిక, పరిణిక, సాత్విక్, రెండవ తరగతిలో ప్రన్షు, అరిద్య,రాహుల్, మూడవ తరగతిలో వి రుత్విక్, పి. శ్రీనాథ్, నాలుగవ తరగతిలో కె. హరీష్. జి రాజేష్. ఐదవ తరగతిలో ఏ దీక్షిత, జి హర్షితలు విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రిన్సిపల్ రామారపు రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిట్టూరి నీటలాక్షప్ప, సుమన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మిగతా విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక,కృష్ణవేణి, స్రవంతి, గౌతమి, నిర్మల, సునీత, ప్రియాంక, విజయ, దుర్గా, వనజ, షీలా, అనురాధ, జ్యోతి రాజ్ ప్రధాన్, విలాస్,పల్లవి,అశ్విని, వసుంధర, శిరీష, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నరేశ్ అడ్వాన్స్డ్ న్యూరో ఆసుపత్రిని ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.సోమవారం వికారాబాద్ పట్టణంలోని ఎంఆర్పీ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నరేష్ అడ్వాన్స్డ్ న్యూరో ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, వికారాబాద్ ప్రజలకు న్యూరో సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ తదితరులు ఉన్నారు.

# ఈ నెల 10న తుది ఓటరు జాబితా

## కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తయారు చేసేది గురువులేనని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శివరాంపల్లి ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల, వీకర్ సెక్షన్ పాఠశాలలకు సంబంధించిన వంద మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో అమ్మా,నాన్నల తర్వాత స్థానం గురువుకి ఇచ్చారని,గురువు గొప్పతనాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి బాగా చాటి చెప్పారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అంధకారాన్ని తొలగించి అజ్ఞానం స్థానంలో జ్ఞానాన్ని బోధించే గొప్ప వ్యక్తి గురువని అన్నారు.గురువుల సేవలను గుర్తించి, గౌరవించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీను నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, ఉపాధ్యాయుల సుదర్శన్, జనార్ధన్ చారి, వెంకటయ్య, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, రూపా దేవి, కరుణాకర్ , సరళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ప్రజావాణికి 114 ఫిర్యాదులు









అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తుంది మంత్రి

### సకల సౌకర్యాలతో మోడల్ స్కూల్ నుతీర్చిదిద్ది విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా అడుగులు

### మోడల్ స్కూల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి చెందిన మంత్రి

### 28 కోట్ల 45 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### టేక్మాల్ మండలంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 20 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లకు శంకుస్థాపనలు

### గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 కోట్ల 45 లక్షలు రూపాయల వ్యయంతో బి.టి రహదారులకు శంకుస్థాపనలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహా





అక్షరవిజేత,టేక్మాల్ : పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తుందని మోడల్ పాఠశాల,కళాశాలకు మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహా అన్నారు. టేక్మాల్ మండలంలో విజయవంతంగా కొనసాగిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు పర్యటన సోమవారం టేక్మాల్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ధనుర గ్రామంలో రూ.400.00 లక్షలు అంచనా వ్యయంతో మెదక్ జిల్లాలో కొత్తపల్లి నుండి చింతకుంట వరకు రోడ్డు ను,టేక్మాల్ ధనురా రోడ్డు 300 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పటిష్టపరుచుటకు శంఖుస్థాపన అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎన్ టి ఎఫ్ డి ఎఫ్ నిధులతో 5.19 కోట్ల రూపాయల వ్యయంతో ఎల్లంపల్లి తాండ మొరవని కుంట,యోగ్యతాండమీదుగా ఆర్ అండ్ బి రోడ్డు టు ఎల్లుపేట ఎక్స్ రోడ్ వరకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మోడల్ స్కూల్ ను పరిశీలించారు.మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని,మీకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 326 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకటాపూర్ తండా వరకు బిటి రోడ్డు , రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నార్సింగి నుండి శంకరంపేట వరకు 1300 లక్షల రూపాయల వ్యయంతోబీటీ రోడ్డు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్,డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈ.ఈ సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు,గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ,ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ భాషా వివిధ ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# అడ్వర్టైజ్మెంట్ బోర్డుల దందాపై విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్ ఆకుల సతీష్



అక్షర విజేత, దుండిగల్ :- మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ మరియు దుండిగల్ మున్సిపాలిటీ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న భారీ అడ్వర్టైజ్మెంట్ బోర్డులు ఇప్పుడు పెద్ద వివాదానికి దారితీశాయి. పౌరుల భద్రతకు ముప్పు కలిగించేలా రహదారి పక్కన, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద, ఎలక్ట్రిక్ పోల్లపై పెద్ద సంఖ్యలో హోర్డింగ్ బోర్డులు ఏర్పాటు చేసిన ఘటనలపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడ్వర్టైజ్మెంట్ బోర్డుల వ్యవహారంలో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సాధారణంగా అడ్వర్టైజ్మెంట్ బోర్డుల ద్వారా సంవత్సరానికి కనీసం 50 లక్షల పైగా ఆదాయం మున్సిపాలిటీలకు రావాల్సి ఉండగా, గత మూడు సంవత్సరాలుగా ఆదాయం లేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.సీడీఎంఏ (%జణహీూ%) స్పష్టమైన సర్క్యులర్ ద్వారా "కొత్త అడ్వర్టైజ్మెంట్ బోర్డులు ఏర్పాటు చేయరాదు, పాత బోర్డులు రీన్యువల్ చేయరాదు, కొత్త పాలసీ వచ్చేవరకు వేచిచూడాలి" అని ఆదేశాలు జారీ చేసినా, స్థానికంగా అధికార పార్టీ నేతల ప్రోత్సాహం, మున్సిపల్ కమిషనర్ల సహకారంతో అనధికారికంగా బోర్డులు ఏర్పాటు అవుతున్నాయని ఆకుల సతీష్ ఆరోపిస్తున్నారు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విజిలెన్స్ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ క్యూట్బుల్లాపూర్ అసెంబ్లీ తరపున అడిషనల్ కలెక్టర్ కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేశారు. ప్రజల ఆస్తులను దోచుకుంటున్న ఈ అవినీతి పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూన్నరు

# టివీఎం పాఠశాలలో ఉపాధ్యాయలకు ఘనసన్మానం



అక్షర విజేత, మధిర : మధిర తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వోన్నత పాఠశాలలో సోమవారం నాడు ప్రధానోపాధ్యాయులు వై.ప్రభాకర్ ఉపాధ్యాయు లందరను, పాఠశాల పూర్వ విద్యార్థి సంఘంవారు, యెస్.యెస్.సి.2025 లో సాధించిన ఉన్నత ఫలితాలు దృష్ట్యా, అంతర్జాతీయఅక్షరాస్యతా దినోత్సవం పురస్కరించుకుని, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ముందుగా, సరస్వతీదేవి విగ్రహానికి, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకు, పాఠశాల నిర్మాణదాత తేళ్లవసంతయ్య విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. శ్రావణమాసంలో సాంప్రదాయ దుస్తులతో అలరించిన ఐదుగురు విద్యార్థినులకు, తలాఒక డిక్షనరీ బహుమతిగా పూర్వ విద్యార్థి సంఘ బాధ్యులు అందచేశారు. హెచ్.ఎమ్. తన ప్రసంగంలో, ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులకు, అన్ని విషయాలలో ఏ కొరతా లేకుండా అండగా వుంటున్న పూర్వ విద్యార్థి సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. 8, 9 తరగతుల విద్యార్థులు, తమ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా బహుమతులు (పెన్నులు) అందచేశారు.ఈ కార్యక్రమంలో, పూర్వ విద్యార్థి సంఘ బాధ్యులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు, బాబ్లా, ఎడవల్లి నాగభూషణం, మక్కెన నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# మాసాయిపేట మండలం లో ఘనంగా గురుపూజోత్సవం






అక్షర విజేత మాసాయిపేట : మండల విద్యా వనరుల కేంద్రం మాసాయిపేట్ లో జరిగిన గురు పూజిత్సవ సన్మాన సభ అనంతరం జిల్లా స్థాయిలో అవార్డు పొందిన డాక్రర్ స్వప్నశ్రీ, రవి కుమార్, శిరీష లను తపస్ మండల శాఖ పక్షాన రాష్ట్ర బాధ్యులు రంగారెడ్డి మండల అధ్యక్ష కార్యదర్శులు భద్రయ్య, ఝూన్సీ టీచర్ ఉపాధ్యక్షులు నాగరాజు శర్మా ను సన్మానించి అభినందనలు తెలియజేశారు.అదే విధంగా ఎం యూ పీ యస్ చె ట్ల చిమ్మాయి పల్లి పాఠశాల లో సోమవారం రోజున ఉపాధ్యత దినోత్సవం జరుపుకున్నారు ముందుగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ పాఠశాల నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికైన హిందీ టీచర్ స్వప్నశ్రీ మండల స్థా యిలో ఉత్తమ టీచర్లు గా ఎంపికైన బాలరాజ్, సుజాత ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. గ్రామస్తుల సౌజన్యం తో ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మిఠాయిలు పంచి పెట్టారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల చేత కే క్ కట్ చేయించి పూలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు నాగరాజు శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించేవారే కాదు వారి తరాల తయారీదారులు అని తెలిపారు.ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ పాఠశాల తరపున అవార్డు గ్రహీత లతో బాటు ఉపాధ్యాందరినీ శాలువాలతో సత్కరించి మన పాఠశాల కు మూడు అవార్డులు రావడం సంతోషకరమని ఉపాధ్యాయులను అభినందించి తమ సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా హిందీ టీచర్ డాక్టర్ స్వప్నశ్రీ కొరియోగ్రఫీ శిక్షణలో ఉపాధ్యాయుల గొప్పద నాన్ని తెలిపే నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

# భార్యను వేదించిన భర్తకు ఏడాది జైలు శిక్ష

### రూ. 500 రూపాయల జరిమానా

### జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ బి. సరోజ




అక్షర విజేత :వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 నగర నిజం: భార్యను వేదించిన భర్తకు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 500 రూపాయలు జరిమానా విదిస్తూ కోడంగల్ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీరామ్ తీర్పు వెల్లడించినారని మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ తెలిపినారు. వివరాలలోకి వెళితే ఆగస్టు 10 2019 న లగచెర్ల గ్రామానికి చెందిన చౌదర్పల్లి సుజాత మహిళా పోలీసు స్టేషన్ కు వచ్చి తన భర్త మరియు అత్త మామలు అంతా కలిసి తనను అదనపు వరకట్నం కోసం వేదిస్తున్నారు అని ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ జి. శ్రీకాంత్ కౌన్సెలింగ్ నిర్వహించిన పిదప కేసును నమోదు చేసి విచారణ జరిపి నేరస్తుల మీద చార్జ్ షీట్ ను దాఖలు చేసి కోడంగల్ కోర్ట్ నందు సమర్పించగా కోడంగల్ మెజిస్ట్రేట్ కేసు యొక్క పూర్వ పరాలు పరిశీలించిన పిదప నేరస్తునికి సంవత్సరం పాటు జైలు శిక్ష మరియు 500 రూపాయలు జరిమానా విదిస్తూ తీర్పు వెల్లడించినారు. ఇట్టి కేసులో నేరస్తునికి శిక్ష పడడేవిదముగా పని చేసిన కోర్ట్ డ్యూటి ఆఫీసర్ సి. రామకృష్ణను మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ అబినంధించినారు.

# నేడు పాపన్నపేట లో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార మహోత్సవం

### మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి

అక్షర విజేత ,శివంపేట : పాపన్నపేట మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార మహోత్సవం నేడు మంగళవారం మధ్యాహ్నం 1 గంటలకు మంజీర గార్డెన్స్ లో నిర్వహిస్తున్నట్లు పాపన్నపేట మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి తెలిపారు. మండలంలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలను, ప్రశంసాపత్రాలను అందజేసి సత్కరించనున్నట్లు వివరించారు.

# సిమెంట్ డీలర్స్-రీటైలర్ పాపన్న పేట- టేక్మాల్ మండలాల నూతన

### అధ్యక్షులుగా కమ్మరి సుగుణాకర్



అక్షరవిజేత,పాపన్నపేట :మెదక్ జిల్లా సిమెంట్ డీలర్స్-రీటేలర్స్ పాపన్నపేట-టేక్మాల్ మండలాల నూతన అధ్యక్షులుగా కమ్మరి సుగుణాకర్ ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గంను పాపన్న పేట మంజీర గార్డెన్ లో సోమవారం సమావేశమై కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కమ్మరి సుగుణాకర్ (నార్సింగి), ప్రధాన కార్యదర్శిగా బాబా (పాపన్నపేట), ఉపాధ్యక్షులుగా మున్నూరి సంతోష్ కుమార్ (పాపన్నపేట), రవి, సంయుక్త కార్యదర్శిగా కృష్ణ ,సలహా దారునిగా యాదగిరి,కోశాధికారిగా ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా బట్టు విక్రమ్ రాజు,సురేష్, శ్రవణ్, శేఖర్, ప్రవీణ్, సుబ్బారావు,బాజా శ్రీకాంత్ (టేక్మాల్), డాక్కప్ప గారి సురేష్ గుప్తా(టేక్మాల్), ప్రవీణ్, అజీజ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# యూరియా కోసం శివంపేట మండలంలో రైతుల రాస్తారోకో.!!





అక్షర విజేత ,శివంపేట : శివంపేట మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం సోమవారం నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రాథమిక సహకారా కేంద్రం సెంటర్ కు యూరియా వచ్చిందని సమాధానంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు సైతం ఇచ్చారు. తీరా ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో యూరియా లేదని చెప్పడంతో ఆగ్రహించిన రైతులు రాస్తారోకో ధర్నాకు దిగారు. ప్రాథమిక సహకార కేంద్రం కు వచ్చిన యూరియా పక్కదారి పట్టించారని రైతులు ఆరోపించారు. దానితో రైతులు ఆగ్రహించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. స్థానిక శివంపేట మండల ఎస్సై మధుకర్ రెడ్డి రైతులను సముదాయించారు. రైతులకు యూరియా ఇచ్చేలా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు అని రైతులు ఆవేదన చెందారు. సీజన్ దాటిపోతున్నందున వెంటనే యూరియా ఇవ్వాలని రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా అందించడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరిపడా యూరియా అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి మండలంలోని వివిధ గ్రామాల రైతులు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ

### మాజీ ఎంపీ నామ



అక్షర విజేత ఖమ్మం:- ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9న ఘనంగా నిర్వహించుకోనున్న సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తున్నాయని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని నామ అన్నారు. సాదాసీదా జీవనం గడిపి, తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని నామ తెలిపారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని కోరారు.

# సంస్థాగత ఎన్నికలపై సమీక్షు



అక్షర విజేత ఖమ్మం : సంస్థాగత ఎన్నికలపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం గాంధీభవన్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ఇంచార్జి ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసి అధ్యక్షులు,టిపిసిసి ఉమ్మడి ఇంచార్జీలు, అనుబంధ సంఘాల చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్ లు, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిదులు, జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా నుండి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థాగత ఎన్నికలపై జిల్లా వ్యవహారాలను డిసిసి అధ్యక్షులు ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులకు వివరించారు.

# పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన ఎంపీఆర్



**అక్షర విజేత ఉప్పల్ :** తెలంగాణ పీసీసీ చీఫ్‌గా మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి ఏడాది అయింది. ఈ సందర్భంగా ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు మందుముల పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ ,మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి మర్యాద పూర్వంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ ,బూపతి రెడ్డి పుష్పగుజ్జాలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# పిఆర్టియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని పిఆర్టియు తెలంగాణ జిల్లా శాఖ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి ఆధ్వర్యంలో స్థానిక జిపిఎస్ కోటగల్లీలోని ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ప్రసన్న కుమారి ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కృపాల్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు నమోదు, సామాజిక సేవతో పాటు ప్రైమరీ స్థాయిలో విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దడంలో విశిష్ట కృషి అందిస్తూ ఉత్తమ పౌరులను తయారు చేస్తున్నందుకు అభినందించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు. ఉపాధ్యాయులందరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయానంద్, మమత, నందిని, ముకుంద, చాత్రోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు!

లచ్చిరెడ్డిగూడెం ఉప్పరి ఆంజనేయులు!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని నవాబు పేట్ గ్రామానికి చెందిన బంగారి నాగరాజు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అకాల మరణం విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని మృతుడి కుటుంబానికి లచ్చిరెడ్డి గూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ యువ నాయకులు ఉప్పరి అంజన్న ముదిరాజ్ తన సొంత నిధుల నుండి తక్షణ ఆర్థిక సహాయం 5,000 వేల రూపాయలు వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపి, మనోధైర్యాన్ని కల్పించి లచ్చిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఉప్పరి అంజన్న మిత్రబృందం శాగ సుధాకర్ రెడ్డి, బండ నాగరాజు, ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాబు పేట్ గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇనగాల. కనకా చారి ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**అక్షర విజేత ఏదిలాపురం మున్సిపాలిటీ :-** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ కి చెందిన ఇనగాల. కనకా చారి ని ఇటీవల అనారోగ్యం తో హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రి నందు చికిత్స చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి, బద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు తప్పని యూరియా తిప్పలు





**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో గత పది రోజులు నుంచి రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. ఉదయం లేచి తన పంట పొలాలను చూసుకోవడానికి వెళ్లాల్సింది పోయి రైతులు యూరియా కోసం వివిధ గ్రామాల నుంచి జిరాక్సు తీసుకొని మండల కేంద్రంలోని రైతు వేదికకు ఉదయం ఐదు గంటల నుంచి క్యూ లైన్ లో నిలబడి అష్ట కష్టాలు పడుతున్నారు. యూరియా రాదని తెలుసుకొని రైతులు ఈరోజు ఎన్ హెచ్ 44 రహదారిపై కూర్చొని రాస్తారోకో చేశారు. యూరియా కావాలని నినాదాలు చేశారు. దయచేసి అధికారులు యూరియా త్వరగా ఇప్పించగలరని రైతులు వేడుకున్నారు.

# కాంగ్రెస్ పాలన.. వాగ్దానాల వంచన







గ్యారంటీల గారడీ.. ప్రజల నిరాశ.

రాష్టంలో ప్రతి వర్గం నిరాశలోనే.

ముగ్గురు మంత్రులున్న సమస్యపై స్పందన ఏది.

బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి.

బీజేపీ భారీ నిరసన ర్యాలీ.. ఘాటైన విమర్శలు.

ఖమ్మంలో ప్రజల సమస్యలతో వినతి పత్రం సమర్పణ.

**అక్షర విజేత ఖమ్మం:-** "మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి" అనే నినాదంతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వలన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు కనబడలేదని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి విమర్శించారు. ఖమ్మం జడ్పీ సెంటర్‌లో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఆవరణమంతా మార్మోగించారు. ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కాంగ్రెస్ పాలనపై ఘాటైన విమర్శలు గుప్పించారు. "మార్పు నినాదాలతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్, నేడు ప్రజల విశ్వాసాన్ని మోసం చేసిందనీ ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ సంతకంతో పంచిన కరపత్రాల్లో చెప్పిన ఆరు గ్యారంటీలు, అదనంగా ఇచ్చిన అరవై ఆరు హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆయన వివరించారు. విద్యారంగంలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకొస్తామని చెప్పి జీతాలకే కేటాయింపులు పరిమితం చేసిందని, మూసివేసిన పాఠశాలలు తిరిగి ప్రారంభిస్తామని చెప్పి మరిన్ని మూతపెట్టే స్థితికి తెచ్చిందని ఆయన ఉదహరించారు. గురుకుల పాఠశాలల్లో, వసతి గృహాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు విద్యార్థుల ప్రాణాలను తీస్తున్నా ప్రభుత్వం కనీసం కళ్ళుత్రజేయలేదని ఆయన ఆరోపించారు. నిరుద్యోగుల కోసం ఇచ్చిన హామీలు అన్నీ గాలిలో కలిసిపోయాయని ఆయన వివరించారు. నిరుద్యోగ భృతి రూపంలో నెలకు నాలుగు వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి జాబ్ క్యాలెండర్‌నే అమలు చేయలేదని మండిపడ్డారు. విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డు హామీ కూడా కాగితాలకే పరిమితమైందని ఆయన గుర్తుచేశారు. మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి పథకం పూర్తిగా మోసమని ఆరోపించారు. నెలకు రెండు వేల ఐదు వందల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క మహిళకూ అందలేదని, వివాహ సమయంలో ఇచ్చే లక్ష రూపాయలు, తులం బంగారం వాగ్దానం కూడా వాయువ్యమైందని వ్యాఖ్యానించారు. పుట్టిన ప్రతి ఆడబిడ్డకు బంగారు తల్లి పథకం తీసుకొస్తామని చెప్పి అమలు చేయలేదని, స్కూటీలు ఇస్తామని చెప్పి యువతను నిరాశలో ముంచేశారని ఎద్దేవా చేశారు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల రహదారులు దెబ్బతిని రవాణా అంతరాయం ఏర్పడిందని, రైతుల పంటలు నష్టపోయి వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విషజ్వరాలు, పారిశుద్ధ్య సమస్యలు పెరిగిపోతున్నాయని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అక్రమాలు జరగడం వల్ల లబ్ధిదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకూ మోసమే మిగిలిందని విమర్శించారు. సీపీఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ విధానం అమలు చేస్తామని చెప్పి దాని ఊసే ఎత్తలేదని, డీఏల బకాయిలు పెరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. అంగన్‌వాడీ టీచర్లు, హోంగార్డులు, పోలీసులు, రేషన్ డీలర్లు ఇలా ప్రతి వర్గం సమస్యలు పరిష్కారం కాకుండా మరింత పెరిగాయని ఆయన పేర్కొన్నారు. నిరసన ర్యాలీ అనంతరం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్ కు తరలి వెళ్లి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గెంటెల విద్యాసాగర్, సన్నీ ఉదయ్ ప్రతాప్, దేవకీ వాసుదేవరావు, వి రమేష్, జ్వాలా నరసింహారావు, నల్లగట్ల ప్రవీణ్ కుమార్, గుత్తా వెంకటేశ్వర్లు , మందడపు సుబ్బారావు, నంబూరి రామలింగేశ్వర రావు, శ్రీరామనేని మనీ, తమ్మెర రజినీ రెడ్డి, మహేందర్ సింగ్, భూక్య వెంకట్, మంద సరస్వతి, వీరవెల్లి రాజేష్ , బండ్ల రీగన్ ప్రతాప్, రుద్రగాని మాధవరావు, మేకల నాగేందర్, కన్నకంటి కృష్ణ చారి , వీరంరాజు, మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పారదర్శకత ఖచ్చితత్వం కోసం సూచనలు కోరిన

బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య యాదవ్.



**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జడ్పిటిసి, ఎంపీటిసి ఓటర్ లిస్ట్ ఫైనల్ వెరిఫికేషన్ కార్యక్రమం ఎంపీడీవో రామస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎలక్షన్ డ్రాఫ్ట్ పబ్లికేషన్, ఓటర్ జాబితాలో అభ్యంతరాలు, సవరణలు వంటి అంశాలపై అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, ఖచ్చితత్వం కోసం సూచనలు కోరారు. ఈ సమావేశంలో బీజేపీ పార్టీ తరఫున చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ పాల్గొన్నారు. వారు ఓటర్ జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎంపీడీవో రామస్వామి తో చర్చించి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ యూనిట్ సభ్యులు మరియు మద్దిలేటి, కాంతయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం వేడుకలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పట్టణం శివాజీ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు, సభాధ్యక్షులుగా చందు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, మమత, ప్రియాంక ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి పిఆర్టియు అధ్యక్షులు సోడి కృపాల్ సింగ్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథిగా శ్రీధర్ స్వామి, మాజీ ఉపాధ్యాయులు, మాజీ సైనికులు మాజీ బ్యాంకు ఉద్యోగి హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా దేవి సింగ్ విశ్రాంత వయోజన విద్య ఉపసంచాలకులు జిఎం శంకర్చ విశ్రాంత సహాయ ప్రాజెక్టు అధికారి, అక్షరాస్యత ఉద్యమంలో పాల్గొన్న టి.రమణ స్వామి, సమాజ సేవకులు చల్ల గంగాధర్ తదితరులు హాజరయ్యారు. టిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ తాటి వీరేశం కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అక్షరాస్యత ఆవశ్యకత గురించి తెలియపరిచినారు. జిఎం శంకర్, రమణ స్వామి అక్షరాస్యత ప్రేరణ గేయాలను ఆలపించినారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు గురించి తల్లిదండ్రుల సహకారం గురించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివరించినారు. ఈ ప్రాంతంలోని విద్యార్థుల తల్లిదండ్రులలో నిరక్షరాస్యులైన వారిని అందరిని ఉల్లాస్ ప్రోగ్రాం ద్వారా అక్షరాస్యులను గావించుటకు ఉపాధ్యాయులు తీర్మానించినారు. అక్షరాస్యతలు విశేషంగా కృషి చేస్తున్న సోడి కృపాల్ సింగ్ ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను టిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దేవి సింగ్, జి.యం.శంకర్ రమణస్వామి, చల్ల గంగాధర్ కు మర్యాదపూర్వకంగా సన్మానించారు.

# దామెరలో చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ముద్దసాని సహోదర్ రెడ్డి.



**అక్షరవిజేత,పరకాల ప్రతినిధి :** కేసీఆర్ ప్రభుత్వం లోనే తెలంగాణ పరకాల అభివృద్ధి చెందాయి. చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు ను స్ఫూర్తిగా తీసుకుని అందరూ సమన్వయంగా పని చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో మనమే గెలవాలి అని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేసిన సహోదర్ రెడ్డి. అందరం కలిసి పనిచేద్దాం కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకొద్దాం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సహోదర రెడ్డి,గండు రామకృష్ణ ,లేతఆకులు సంజీవరెడ్డి , బోలోజు కుమారస్వామి ,జాకీర్ అలీ ,కృపాకర్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ లో అక్రమంగా చర్చిల నిర్వహణ

మోహన్ రావు నగర్ కాలనీ చర్చి పాస్టర్ పై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన హిందూ సంఘుల నాయకులు..



**అక్షర విజేత కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జోహార్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో హిందువుల కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి లైసెన్స్ మరియు ఎన్ఓసి ఉందా అని అవమానించిన బాలాజీ నగర్ మోహన్ రావు కాలనీ చర్చి పాస్టర్ నిన్న మార్వాడి లైన్లో అక్రమంగా చర్చలు నిర్వహిస్తున్న నిర్వాహకులపై కాలనీ వాసులు బజరంగ్ దళ్, హిందూ వాహిని కార్యకర్తలు ,బిజెపి నాయకులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చిన విషయం మీకందరికీ తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న మోహన్ రావు కాలనీవాసులు బాలాజీ నగర్ మెయిన్ రోడ్ లాస్ట్ వైన్స్ ఎదురుగా ఉన్న బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్లో అద్దెకు తీసుకొని అక్రమంగా నిర్వహిస్తున్న చర్చి గురించి బజరంగ్దళ్ మరియు హిందూ వాహిని కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. కాలనీ వాసుల తో కలిసి హిందూ బంధువులు అక్కడికి వెళ్లి ఆ అక్రమ చర్చి గురించి ప్రశ్నించడంతో మా చర్చి గురించి పక్కన పెట్టండి అసలు మీ వెంకటేశ్వర స్వామి గుడికి లైసెన్స్ మరియు ఎన్ ఓ సి ఉందా అని హిందూ దేవాలయాలను మరియు హిందూ దేవుళ్లను అవమానించడం జరిగింది. ఈ విషయంపై ఈరోజు కాలనీ వాసులు బజరంగ్దళ్ హిందూ వాహిని కార్యకర్తలు బిజెపి నాయకులు శ్రీ వెంకటేశ్వర స్వామిని అవమానపరిచిన చర్చి పాస్టర్ పై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. మతాల మధ్య చిచ్చు పెట్టే ఇలాంటి మతోన్మాద పాస్టర్ల పై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, కుల సంఘాలు, హిందూ సంఘాలు మరియు బిజెపి కార్యకర్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# రైతులకు సరిపడా యూరియా ను అందించాలి

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప



**అక్షరవిజేత,టేక్మాల్ :** రైతులకు యూరియా కొరత తీర్చాలని మండల బిఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. మండల కేంద్రమైన టేక్మాల్ లో సోమవారం నాడు అగ్రోస్ రైతు సేవ కేంద్రం ముందు నిరసన చేపట్టడంతో సిఐ రేణుక రెడ్డి, ఎస్సై రాజేష్ సంఘటన స్థలానికి చేరుకుని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని రైతులకు చెప్పడంతో ఆ నిరసన ను సద్దుమణిగించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ రైతులకు అవసరమైనంత యూరియాను అందించాలని అన్నారు. మండల రైతులకు యూరియా కొరత తీర్చాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం అసమర్థత పాలన వల్ల రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులకు సరిపడా యూరియా ను అందించాలని కోరారు. ఆయన వెంట నవ్య భారతీ యువజన సంఘం అధ్యక్షులు నాయికోటి భాస్కర్,మాజీ ఎంపీటీసీ సిద్దయ్య, నాయకులు రవి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు...

# సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ఆయుధం జిల్లా ఎస్పీ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సోమవారం ప్రజలకు ఆన్లైన్ మోసాలపై హెచ్చరిక జారీ చేశారు ఆన్లైన్ ఆఫర్లు డిస్కౌంట్ల పేరుతో వచ్చే నకిలీ లింకులు వాట్సాప్ ద్వారా పంపే ఏపీకే ఫైల్స్ ట్రాఫిక్ చలాన్, ఎస్బిఐ ఆధార్ వంటివి ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని తద్వారా డేటా డబ్బు దోచుకోబడతాయని ఆయన తెలిపారు ప్రజలు ఇలాంటి మోసపూరిత లింకులను గమనించిన వెంటనే 1930 నంబరు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# “కంచె చేను మేస్తే “



ప్రత్యమ్నయ పౌర సమాజం ఖమ్మం











**అక్షర విజేత ఖమ్మం:-** భక్త రామదాసు కళా క్షేత్రం లో ప్రత్యామ్నాయ పౌర సమూహం ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ “సర్” స్పెషల్ ఇంటెన్సివ్ రిజిస్ట్రేషన్ పేరుతో బీహార్లో 65 లక్షల ఓట్లు తొలగించటాన్ని నిరసిస్తూ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు అధ్యక్షత వహించిన డా. రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఖమ్మం వాసి ఈ రోజు గణపతి లడ్డును 50 లక్షల పైన ఖరీదు కి కొనడం ఒక విషయమైతే గత నెల పాలస్తీనా ప్రజలకు మద్దతుగా ర్యాలీ జరగటం మరొక మంచి విషయం అన్నారు. ఖమ్మం ప్రజలు మానవతా విలువలు , ప్రజాస్వామ్య విలువలు పట్ల ఎప్పుడూ సరైన దృక్పధంతో నిలబడతారని చెప్పారు.ముఖ్య వక్త పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో వున్నవాళ్లు ఎన్నికలను ఏ రాష్ట్రంలో గెలవాలో , ఏ రాష్ట్రాలను వదిలి వేయాలో నిర్ణయించుకొని ఎలెక్షన్లను నిర్వహిస్తున్నారు. గెలవాలనుకున్న రాష్ట్రాలలో ఎక్కువ దశలలో ఎన్నికల నిర్వహణ జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణ అనేది రాజకీయ పార్టీల వ్యవహారం కాదని , ప్రజలకి ,ప్రజాస్వామ్యానికి సంబంధించినదని అన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామకం లో చీఫ్ జస్టిస్ ను తప్పించి కేంద్ర మంత్రిని చేర్చటం ద్వారా విశ్వసనీయత దెబ్బతిందన్నారు. ఎన్నికలు ముగిసిన రోజు ప్రకటించిన వోటింగ్ శాతానికి , ఫైనల్ వోటింగ్ శాతానికి మధ్య 11 రోజుల సమయం పట్టిందన్నారు. చండీఘడ్ లో కేవలం 644 పోలింగ్ బూతుల సమాచారం రావటానికి 5 రోజులు పట్టటం హాస్యాస్పదం అన్నారు. ఆంధ్రా లో ప్రొవిషనల్ ,ఫైనల్ పర్సెంటేజీల మధ్య తేడా 12 .5 % గా ఉందన్నారు. గత లోకసభ ఎన్నికల లో ఈ శాతం 5 కోట్ల ఓట్లు గా ఉంది. ఈ తేడా లేకపోతె ప్రతిపక్ష పార్టీ లకు 305 సీట్లకు పైగా వచ్చేవన్నారు. ఫేస్ 2 ఎన్నికల డేటా కనీసం స్టేట్ విస్ గా కూడా ఇంతవరకు లేదన్నారు. ఇందులో మెజారిటీ స్థానాలు ఎన్డీయే నెగ్గటం లో ఆశ్చర్యం లేదు. దేశంలో ఇంతవరకు ప్రొవిషనల్ ,ఫైనల్ ఓట్ల శాతాలలో 2 % కన్నా ఎపుడు వ్యత్యాసం లేదు. మొన్న యుపి లో ఈ వ్యత్యాసం 2 % మాత్రమే ఉంటె ఎన్డీయే సీట్లు తగ్గాయి. ఎన్నికల సంఘం మహా మాయాజాలం వల్ల ఎన్నికల ఫలితాల తర్వాత పోలింగ్ శాతాన్ని ప్రకటించటం జరుగుతుందన్నారు. సుప్రీం కోర్టు అడిగినా సరైన వివరాలు ఇవ్వటంలేదు. ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకోవటం కాదు ప్రభుత్వమే వోటర్లని సెలెక్ట్ చేసుకొంటుంది. ప్రభుత్వం నెమ్మదిగా ప్రజలకి. ఓట్ల చోరీని అలవాటు చేస్తోందని , ప్రజలు మేల్కొనక పోతే భవిష్యత్తు అంధకార మైతుందన్నారు. హిందూ రాజ్యం స్థాపిస్తామంటే జనసంఘ్ పార్ట్ కి వచ్చిన ఓట్లు అత్యధిక శాతం 9 .5 %. ఇప్పుడు అవినీతి , ఎమర్జెన్సీ పేరుతొ అనేక ప్రతిపక్షాల సహకారంతో నెమ్మదిగా అధికారం లోకి వచ్చినవాళ్లు ఇప్పుడు తప్పుడు ఓట్లతో వాళ్ళ హిందూ ఎజెండాను ముందుకు తీసుకు వస్తున్నారు. ఈ దేశం ఒక్క ఆత్మ ఎన్నికల ప్రజాస్వామ్యం లో ఉంది. దీని ఖమ్మం ప్రజలు వదలకుండా పోరాడాలన్నారు. ప్రత్యామ్నాయ పౌర సమూహం.

## వర్షం తగ్గినా రోడ్ల మరమ్మత్తులు లేవు ప్రజలకు మిగిలింది ఇబ్బందులే







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తున్నట్లు రాజకీయ నాయకులు చెబుతున్న మాటలకి, వాస్తవాలకి ఎక్కడా పొంతన లేదు. గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను నేటికి పునరుద్ధరించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాహనదారులు ఆరోపించారు. దెబ్బతిన్న రోడ్లు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. తాజాగా బాపూజీ నగర్ సిగ్నల్ వద్ద ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యను స్థానిక నాయకులు పట్టించుకోలేదా? చూసిన చూడనట్లు వ్యవహరిస్తున్నారా అన్న అనుమానం వాహనదారుల్లో కనిపిస్తుంది. రోడ్డుపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు, ప్రయాణించడానికి వీలు లేకుండా కృంగిపోయిన మ్యాన్ హెూల్ ఒకవైపు, ఈ సమస్యలతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. వర్షాలు తగ్గిన తరువాత కూడా రోడ్డు మరమ్మత్తులు చేయకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లి కార్జున్ చొరవ తీసుకోవాలని కోరారు..

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా బస్వా లక్ష్మీనర్సయ్య



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన బస్వా లక్ష్మీనర్సయ్య నియమితులయ్యారు. నిజామాబాద్ నగరానికి చెందిన బస్వా లక్ష్మీనర్సయ్య నియమితులయ్యారు. నిజామాబాద్ నగరానికి చెందిన బస్వా లక్ష్మీనర్సయ్య గతంలో నిజామాబాద్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. బస్వా లక్ష్మీనర్సయ్య తనను కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయానికి పంటల సాగుకు ప్రసిద్ధి చెందిన ఇందూర్ జిల్లాకు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్ష పదవిని కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## కంటోన్మెంట్ వాణి: ప్రజల సమస్యల పరిష్కారానికి సిద్ధమైన వేదిక









**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి బోయిన్ పల్లి కంటోన్మెంట్ గ్రౌండ్ లో ఈనెల 10 వ తేదీ బుధవారం నాడు ఏర్పాటు చేస్తున్న “కంటోన్మెంట్ వాణి” కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ ఈ కంటోన్మెంట్ వాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరి చందన మరియు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇంజనీరింగ్ ,పోలీస్, రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ , హెల్త్ డిపార్ట్మెంట్స్ అధికారులు, కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ మరియు కంటోన్మెంట్ బోర్డు లోని అన్ని డిపార్ట్మెంట్స్ అధికారులు పాల్గొంటున్నారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం సులువు అవుతుందని, కావున కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇంద్రనగర్ గ్రామానికి చెందిన వడ్లూరి ఓదానందం సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది

## బోయిన్‌పల్లి డివిజన్‌లో తవ్వకాలు ప్రజలకు తిప్పలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బోయిన్పల్లి డివిజన్ లో సమస్యలు ఇస్తా వేసినట్లు కనిపిస్తున్నాయి. 119 డివిజన్ పరిధిలో కళ్యాణి థియేటర్ పక్కన ఉన్న రోడ్డులో పెద్ద ఎత్తున తవ్వకాలు నిర్వహించి వదిలేశారని స్థానికులు మండిపడుతున్నారు. గత నెల రోజులుగా తవ్వకాలు నిర్వహించి తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఈ తవ్వకాలు అర్థం పడుతున్నాయి. మురుగునీరు వరద నీరును స్థానిక నాలాకు అనుసంధానం చేసేందుకు ఈ తవ్వకాలు చేపట్టి అలాగునే వదిలేసారని స్థానికులు వివరించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తున్న అని స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ చెప్పడం అందరికీ తెలిసింది కానీ ఈ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు. అధికారులతో తవ్విన రోడ్లను ఎప్పుడు పూర్తి చేస్తారు అన్న ప్రశ్న తెరమీదికి వస్తోంది. గడచిన కొద్ది రోజులుగా వర్షాలు కురిసాయని ఆలస్యం అవుతుందని స్థానికులు భావించినప్పటికీ, రాజాగా వర్షాలు లేకపోవడం తవ్విన రోడ్లను తిరిగి పునరుద్ధరించకపోవడం స్థానికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షం కారణంగా వరద నీరు డ్రైనేజీ నీరు కలిసి పోవడంతో అటువైపు వెళ్లేందుకు జనం భయపడ్డారు. ఈ సమస్యను పరిష్కారం చేస్తానని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తవ్విన రోడ్లను తిరిగి పునర్దరించలేదని స్థానికులు తెలిపారు. అయ్యా స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ ఇప్పటికైనా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు. తవ్విన రోడ్లను బాగు చేసి రాకపోకలకు సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ సోమవారం అనారోగ్య కారణంగా అత్యవసరంగా వనపర్తి లోని ప్రజా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆసుపత్రికి చేరుకొని వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ ని పరామర్శించారు షుగర్ లెవెల్స్ ఎక్కువ అవ్వడం తో పాటు బిపి లో అవ్వడంతో అత్యవసరంగా ఆసుపత్రికి రావాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు వివరించారు అందుకు స్పందించినా ఎమ్మెల్యే వెంటనే అపోలో ఆసుపత్రికి వెళ్లాలని అక్కడ నేను ఎంత చూసుకుంటానని వారికి భరోసా కల్పించి పంపించారు ఆర్మీ జవాన్ హనుమంతును పరామర్శించిన ఎమ్మెల్యే గాల్ బ్లాడర్ లో సమస్యతో శస్త్ర చికిత్స చేయించుకున్న ముందరి తండాకు చెందిన ఆర్మీ జవాన్ హనుమంత్ నాయకులు సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాల్ బ్లాడర్ లో అరుదుగా కొంతమందికి రాళ్లు వస్తుంటాయని శాస్త్ర చికిత్సతో అవి నయమవుతాయని భయపడాల్సిన పని లేదని జవాన్ కు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.ఏమైనా ఇబ్బంది ఉంటే తనకు తెలియజేయాలని అవసరమైతే మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ పంపిస్తానని ఎమ్మెల్యే యువకుడికి భరోసా కల్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**అక్షరవిజేత మామడ:** ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యయులుగా ఎంపికై అవార్డులు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులకు మండల పరిషత్ కార్యాలయంలో సన్మానం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంఈవో వెంకట రమణ రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని, ఒత్తిడులు ఉన్నా సరే నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.

## రేషన్ షాప్ ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జువ్వడి నర్సింగరావు, కృష్ణారావు కి పాలాభిషేకం చేసిన కోరుట్ల పట్టణ ప్రజలు



**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి :** కోరుట్ల పట్టణ 17 వార్డు గంగంపేట్ లో రేషన్ షాప్ ముందు ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యాన్ని ఇస్తున్నందుకు కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ,మంత్రులకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ,జువ్వాడి కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన 17 వార్డ్ ప్రజలు వారు మాట్లాడుతూ గతః 10 సంవత్సరాల కాలం తెరాస ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డ్ ఇచ్చిన దాఖలాలు లేవని పెండ్లి అయి పిల్లలు 9సంవత్సరాల వయసు వచ్చిన గాని రేషన్ కార్డులో పేరు లేదు కొత్తరేషన్ కార్డ్ లేక ప్రభుత్వాపాలలకు దూరంగా ఉంది బీద వారు బాధపడ్డారు ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ 6 నెలల్లో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డ్ ఇవ్వడం చాలా సంతోసాకారం అని ,దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదవాడికి సన్నబియ్యం అని ఒక్కరికి 6 కిలాల చొప్పున సన్నబియ్యం పంచుతున్న గణత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీకే సాధ్యమని ప్రధాన మంత్రి,ముఖ్యమంత్రి ఏ సన్న బియ్యాన్ని తింటున్నారో ఆ సన్న బియ్యాన్ని పేద ప్రజలు ఇస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ధన్యవాదాలని సంతోషంతో చెప్పారు ఇట్టి కార్యక్రమంలో 17 వార్డ్ మాజీ కౌన్సిలర,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోగ్రబి,అక్బర్,నరేష్, అబు శాన్,సోనీ, వాజీద్, సురేష్, సమిద్,రాజేందర్, తబ్రేస్,గయాస్,ధర్మరాజ్, కైసర్, షహీద్,రాములు, పసి , షేకిల్ రెహమాన్, శంకర్ ,చాంద్, షేకిల్,

## బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా కరణం పరిణిత సోమశేఖర రావు



**అక్షరవిజేత, పాపన్నపేట :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కరణం పరిణిత సోమశేఖర రావును నియమిస్తూ రాష్ట్ర శాఖ అధ్యక్షులు రామచందర్రావు ఉత్తర్వులు జారీ చేశారు. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా కరణం పరిణిత సోమశేఖర్ రావు ను నియమించినట్లు రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మాలలకు అన్యాయం చేస్తున్న వర్గీకరణ జీవో99, రోస్టర్ 22ను నిరసనగా

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి.



**అక్షర విజేత చొప్పదండి :** జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్,నియోయక వర్గ ఇంచార్జి అధ్వర్యలో. చొప్పదండినియోజకవర్గం ఆరు మండలాల మాలలతో సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఈ రోజు నిరసన,ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధానంగా సుప్రీంకోర్టు ఇచిన గైడ్లెన్స్ కు,తుంగలోతొక్కి,కేవలం ఒకవర్గ ఓట్లకోసం అశాస్త్రీయంగంగా,ఎలాంటి శాస్త్రిమైన లెక్కలు లేకుండా,ఎపరికల్ డాటా లేకుండా జీవో99, ద్వారఎస్సీ వర్గీకరణ చట్టం ఏప్రిల్14,2025 తెలంగాణ ప్రభుత్వంతీసుకోవచ్చింది మూడు గ్రూపులుగా గ్రూప్1,గ్రూప్2,గ్రూవ్3చేస్తే..మాలలకు గ్రూప్3లో 22రోస్టర్ కేటించడం వల్ల విద్యా,ఉద్యాగోలలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగింది.ఇంజనీరింగ్,మెడికల్,డెంటల్ లో మాల,మాల ఉపకులాల విద్యార్థులకు అన్యాయం జరిగింది, మరియు శాతవన గెస్ట్ 35పోస్టులలో ఒక్కటీ కూడా మాల,మాల ఉపకుల్లాకు దక్కక పోవడం తీవ్ర అన్యాయం,కావునరాష్ట్ర ప్రభుత్వం వెంటనే రోస్టర్ విధానాన్ని సవరించాలి,మాలలకు రోస్టర్ విధానం 20లోపు 2పాయింట్స్ కేటాయించలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తు చొప్పదండి నియోజక వర్గ ఎమ్మల్యే మేడిపల్లి సత్యం క్యాంప్ కార్యాలయ ఇంచార్జి ద్వారా అందజేయడం జరిగింది వినతి మాలలకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని ఉద్యమాలు పోరాటాలు మాలలకు కొత్తకాదు,మాలల వల్ల ప్రభుత్వాలు నిలబడతాయి కులుతాయి అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్,నియోజక వర్గ ఇంచార్జి కునమల్ల చంద్రయ్య,చొప్పదండి మండల అధ్యక్షుడు పిట్ట మనోహర్,గంగాధర అధ్యక్షుడు తాళ్ళ సురేష్,కయిత రాజు,రాజేష్,స్వామి,గ్రామ అధ్యక్షులు కాటాము శంకర్,అనంతుల,శంకరయ్య,కట్టేకోల లక్ష్మణ్, గోలిపెల్లి మోహన్, కదారి శంకర్,అనంతుల రాకేశ్,మనోహర్ లు పాల్గొన్నారు

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదలి

పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో వినతి పత్రం అందజేత



**అక్షర విజేత, చేవెళ్ల :** బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పిడిఎస్యు వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద జిల్లాలోని అనేక విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. ఈ స్కీం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం. అయితే, గత కొన్ని నెలలుగా ఈ స్కీం కింద పాఠశాలలకు చెల్లించవలసిన బకాయిలు విడుదల కాకపోవడం వల్ల విద్యా సంస్థలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ఇది విద్యార్థుల విద్యా హక్కును ప్రభావితం చేస్తోంది.ఈ నేపథ్యంలో, బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయలని డిమాండ్ చేయడం జరిగింది. దానితోపాటు విద్యార్థులు నిర్బంధం లేకుండా తమ విద్యను కొనసాగించగలుగుతారు మరియు పాఠశాలలు కూడా నాణ్యమైన సేవలు అందించగలుగుతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ చేవెళ్ల పాల్గొనడం జరిగింది.

## విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యయునికి సన్మానం



**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపాలిటీ వార్డు దామరాగిద్ద గ్రామ ఉపాధ్యాయుడు బాలాజీ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయులు బాలాజీ ని పలువురు గ్రామ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బాలాజీ ని,శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మాలిపేద్ది వెంకటేశం గుప్తా మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ, విద్యా సంస్థలలో పని చేసే, అధ్యాపకులను, ఉపాధ్యాయులను.సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ నన్ను ఘనంగా సత్కరించి ఆశీర్వదించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు . ఈ అమూల్యమైన అవార్డు నా జీవితంలో గొప్ప గుర్తుగా నిలిచిపోతుందని మీ అందరి ఆశీస్సులు, శుభాకాంక్షలు, ఆదరణ వల్లే ఈ గౌరవాన్ని పొందడం సాధ్యమైందని. ఈ అత్యుత్తమ గౌరవానికి కారణమైన నా గ్రామానికి, అందరికి రుణపడి ఉటానని అందరికి హృదయపూర్వకకృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు వెంకటేశం గుప్తా,మన్నెగూడెం కిష్టయ్య ,టి మల్లయ్య ,మాల నరసింహులు ,ఏర్పుల ఆనంద్ ,మాచన్పల్లి యాదయ్య,ఏర్పుల అంజయ్య,బ్యాగరి అనిల్ ,తెలుగు మల్లేష్ ,బోడ రామయ్య,మిరియాల నరసింహులు,బ్యాగరి ప్రభు,డప్పు రాజు,బోడ ప్రకాష్‌బోడ పవన్ కుమార్,బేగరి అనిల్, బోడ రామయ్య, మాల నర్సిములు, బేగరి దేవయ్య, మచ్చన్ పల్లి యాదయ్య గార్లు మరియు పలువురు గ్రామస్తులందరూ నేను తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు

# ఆడవాళ్లకే ఎక్కువగా చలి తీవ్రత



చలి తీవ్రత ఏమాత్రం తగ్గడంలేదు. ఉదయం తొమ్మిది దాటుతున్నా.. గజగజా వణకడం మాత్రం తప్పడంలేదు. అయితే, చలిలో ఆడవాళ్లే ఎక్కువగా వణుకుతుండటం ఎప్పుడైనా గమనించారా? 'అది నిజమే!' అని వైద్య నిపుణులు అంటున్నారు. ఎందుకంటే.. పురుషులతో పోలిస్తే, మహిళలే ఎక్కువగా చలి బారినపడతారట. ఇందుకు కారణాలు అనేకం. అందులో మొదటిది.. మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత. నెలసరి కారణంగా శరీరంలో.. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. ఇవి, శరీర ఉష్ణోగ్రతను ప్రభావితం చేస్తాయి. అంతేకాకుండా, మహిళల్లో జీవక్రియ రేటు తక్కువగా ఉండటం కూడా మరో కారణం. దీనివల్ల శరీరంలో తక్కువ వేడి ఉత్పత్తి అవుతుంది. ఉష్ణోగ్రత తగ్గడం వల్ల వారికి మరింత చలిగా అనిపిస్తుంది. మహిళల శరీరంలో ఎక్కువ మొత్తంలో పేరుకుపోయే కొవ్వు.. అంతర్గత వేడిని ప్రసరింపజేసే రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ఫలితంగా, మహిళలు మరింత చలిని అనుభవిస్తారని నిపుణులు చెబుతున్నారు.

## ఇలాంటి ఆహారాలు మీ కిడ్నీలను దెబ్బతీస్తాయి.. వెంటనే వాటికి గుడ్ బై చెప్పండి



కిడ్నీ మన శరీరానికి అవసరమైన అవయవాలలో ఒకటి. ఇది శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలోని ఈ ముఖ్యమైన భాగాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అయినప్పటికీ, వేగంగా మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల పట్ల అజాగ్రత్తగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే ఈ 5 ఆహారాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి అనారోగ్యకర ఆహారాల గురించి తెలుసుకుందాం. మీరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురికాకూడదనుకుంటే పాల ఉత్పత్తులకు అంటే చీజ్, క్రీమ్, వెన్న వంటి పూర్తి కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. దీంతో కిడ్నీ, గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. అలాగే, మీరు టమాటాలను ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే, అది మూత్రపిండాలకు హానికరం. మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండటానికి, టమాటాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. ఫ్యాక్ట్ ఫుడ్స్ అన్ని విధాలుగా ఆరోగ్యానికి హానికరం. ఇలాంటి ఆహారాన్ని తాజాగా ఉంచడానికి, అధిక సోడియం ఉపయోగిస్తారు. ఇది రక్తపోటును పెంచుతుంది. మూత్రపిండాలను కూడా ప్రభావితం చేస్తుంది. అలాగే, నారింజ కూడా. ఇందులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది మూత్రపిండాలకు హానికరం. మీరు మీ ఆహారంలో నారింజను కూడా చేర్చుకుంటే, ఈరోజే దానికి వీడ్కోలు చెప్పండి. మూత్రపిండాల వ్యాధి ఉన్నవారికి రెడ్ మీట్ చాలా హానికరం. దీన్ని తీసుకోవడం వల్ల కిడ్నీకి ఎక్కువ నష్టం వాటిల్లుతుంది.

## బెండకాయలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా.. తెలిస్తే షాకవుతారు



బెండకాయలు.. వీటినే ఇంగ్లిష్‌లో ఓక్రా అని, లేడీస్ ఫింగర్ అని కూడా పిలుస్తారు. బెండకాయలను మొదటగా ఆఫ్రికాలో పండించారు. ఆ తర్వాత నుంచి ఇవి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు వ్యాపించాయి. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది బెండకాయలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. బెండకాయలను లేతగా ఉన్నప్పుడే తినాల్సి ఉంటుంది. ముదిరితే రుచి అంత బాగోవు. ఇక బెండకాయలతో మనం వేపుడు, పులుసు వంటివి చేస్తుంటాం. చాలా మంది వీటిని చారు వంటి వాటిలోనూ వేస్తుంటారు. దీంతో ఇవి చక్కని రుచిని కలిగి ఉంటాయి. అయితే బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.

**హార్ట్ ఎటాక్ రాదు..**

బెండకాయల్లో విటమిన్లు ఎ, సిలతోపాటు మెగ్నిషియం, పొటాషియం, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కాయలను తరచూ తినడం వల్ల వీటిల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. బెండకాయలను తరచూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణాశయం, పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. బెండకాయలను తినడం వల్ల మన శరీరం ఆహారాల్లో ఉండే కొవ్వును శోషించుకోదు. దీంతో శరీరంలో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకోవచ్చు. ఫలితంగా రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**అధిక బరువు తగ్గుతారు..**

బెండకాయల్లో పాలిఫినాల్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వీటిల్లో ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి బెండకాయలు ఒక వరం అనే చెప్పవచ్చు. వీటితో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. బెండకాయలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అధిక బరువు ఉన్నవారు బెండకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేయడంలో బెండకాయలు ఎంతో ఉపయోగపడతాయి. దీంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

**కంటి చూపు మెరుగు పడుతుంది..**

బెండకాయల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. తరచూ బెండకాయలను తినడం వల్ల కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. వీటిని తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గించుకోవచ్చు. బెండకాయల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో క్యాల్షియం, విటమిన్ సి, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా బెండకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# రాజ్యాంగంలో సైన్స్ స్ఫూర్తి



'ఎవరో చెప్పారని, లేదా సంప్రదాయమని, లేదా నీకు నీవే ఊహించుకొని దేనినీ నమ్మొద్దు! చెప్పిన గురువు మీద గౌరవంతో విన్నదంతా నమ్మొద్దు! నీకు నువ్వే పరీక్షించి, విశ్లేషించుకుని అది మంచిదని, సమాజానికి మేలు చేస్తుందని బోధపడిన తర్వాతే దాన్ని స్వీకరించు, దాన్ని నీ పథంగా అనుసరించు!' అని రెండున్నర వేల సంవత్సరాల క్రితం బుద్ధుడు చెప్పాడు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఎలా పరిగణించి ముందుకెళ్లాలో తెలియజెప్పడానికి ఈ మార్గాన్ని ఆయన సూచించాడు. దీనినే ప్రపంచవ్యాప్తంగా 'సైంటిఫిక్ టెంపర్' అనే భావనకు సమగ్రమైన నిర్వచనంగా పరిగణిస్తున్నారు. 'సైంటిఫిక్ టెంపర్' అనే మాటను తొలుత వాడింది సిద్ధాంతకర్త కాదు, భాషావేత్త అసలే కాదు. జవహర్‌లాల్ నెహ్రూ 1946లో తన పుస్తకం 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో ఈ మాటను మొదటిసారి ఉపయోగించారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఈ భావన మరింత గౌరవనీయమైన స్థానాన్ని ఆక్రమించింది. 1958లో సైన్స్ పాలసీ వచ్చినప్పటి నుంచి ఈ మాటను విరివిగా వాడటంతోపాటు సైన్స్– సమాజం మధ్యనున్న సంబంధ బాంధవ్యాలను బలోపేతం చేయడానికి కృషి పెరిగింది. 'సైన్స్ టెంపర్' అనే మాటను తెలుగులో 'సైన్స్ అభినివేశం' లేదా 'శాస్త్రీయ అభినివేశం' అని అనువాదం చేసుకోవచ్చు. ప్రశ్నించడం, పరిశీలించడం, పరీక్షించడం, ప్రతిపాదించడం, విశ్లేషించడం, సమాజానికి అనువర్తింప చేయడం, ఫలితాలను జాగ్రత్తగా పరిశీలించడం వంటివి ఈ కోవలోకి వస్తాయి. ప్రపంచంలో భారతదేశమే తొలిసారి తన రాజ్యాంగంలో ఈ 'సైంటిఫిక్ టెంపర్' గురించి పేర్కొన్నది. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నియమాలని విధిగా గౌరవిస్తూ జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించాలని మొదలయ్యే ప్రాథమిక విధులు పౌరులకు ఉంటాయని ఆర్టికల్ 51 (ఎ) హెచ్ చెప్తుంది. ఇందులో ఎనిమిదవది అయిన హెచ్.. '%ఒ ఎవజవఞ్జీశ్రీఱ్వ ఎఱఎజ్జ్‌బ్జ్‌ఎవ-జూబజీ, ష్రబుఱఅఅఎం ఖఱఎం ఎఱఅఐఱణ్ సీఱ ఐణఐజిఅఐ ఖఱఎం తీఎఱశీతీఎ%' అని వివరిస్తున్నది. ఈ మాటలను జాగ్రత్తగా గమనిస్తే సైంటిఫిక్ టెంపర్‌తో పాటు మానవత, జిజ్ఞాస, సంస్కరణ అనే భావనలు కూడా కనబడతాయి. ఈ నాలుగింటిని కలగలిపి మన దృష్టి పథాన్ని రూపొందించుకోవాల్సింది ఉంటుంది. 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు ఈ 'హెచ్' అధికరణం వచ్చి అంతర్భాగమైంది. మరి భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎంత ఖర్చు పెడుతున్నదనే సందేహం రాకమానదు. జీడీపీలో 0.66 శాతమే భారతదేశం ఇం దుకు కేటాయించింది. నిజానికి ఒక శాతం చేస్తున్నట్టు రెండు దశాబ్దాల గా మనం వింటున్నాం, కానీ వాస్తవరూపం ధరించలేదు. తమ తలసరి ఆదాయంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు 3.07, చైనా 2.4, దక్షిణ కొరి యా 4.5 శాతం చొప్పున ఖర్చు పెడుతున్నాయి. కనుకనే, ఆ మేరకు ఫలితాలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మంచి పరిశోధనలు చేయ డం వల్లే పారిశ్రామికంగా ఆ దేశాలు లాభదాయకమైన స్థానంలో ఉండగలుగుతున్నాయి. ఉత్తమమైన మానవ వనరులున్న మన దేశం కనీసం ఒక శాతం ఖర్చు పెట్టగలిగితే అద్భుతమైన ఫలితాలు వస్తాయి.

# పౌరసత్వం కోసం ప్రసవాలు




పుట్టిన దేశాన్ని వీడి అమెరికాలోనే శాశ్వత నివాసం ఏర్పర్చుకున్న వాళ్లు కోకొల్లలు. పౌరసత్వం కోసం శతవిధాలా ప్రయత్నించేవాళ్లు తండోపతండాలు. అది వాళ్ల హక్కు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే అమెరికా పౌరసత్వం అనివార్యమని భావించే తల్లిదండ్రులున్నారు. ఆ మోజు ఎంతటి విపరీత ధోరణికి దారితీస్తున్నదంటే భావితరాల భవితవ్యాన్ని కూడా అంధకారంలో పడేసేందుకూ అమెరికాలోని భారతీయ పౌరులు వెనుకాడటం లేదు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో పుట్టే పిల్లలకు ఆ దేశ పౌరసత్వం వస్తుంది. దీన్ని యూఎస్ బర్త్ రైట్ సిటిజన్‌షిప్ అంటారు. అమెరికాకు వలసవెళ్లిన వారికి అక్కడ పిల్లలు పుడితే వారికి జన్మతః పౌరసత్వం వస్తుంది. 1868లో అమెరికా 14వ సవరణ ద్వారా ఈ హక్కును ఆ దేశ రాజ్యాంగంలో చేర్చారు. ఇప్పుడు ఆ హక్కును రద్దు చేస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి స్థానికంగా పిల్లలు పుడితే తమ దేశం పౌరసత్వం ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. ఈ విధానం ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి రానున్నది. అంటే ఫిబ్రవరి 19 వరకు పుట్టే పిల్లలకు మాత్రమే పుట్టుకతో అమెరికా పౌరసత్వం వస్తుంది. అందుకే 'అమ్మ' ఆత్మ ఉత్తపడుతున్నది. 7, 8 నెలల గర్భిణులుగా ఉన్న తల్లులు ముందస్తు ప్రసవాలకు సిద్ధమవుతున్నారు. అమెరికా, భారత జాతీయ మీడియా కథనాల ప్రకారం.. అమెరికాలోని భారతీయ మహిళలు 2 రోజులుగా ప్రసూతి దవాఖానలకు పోటెత్తుతున్నారు. 7 నెలలు నిండిన గర్భిణులు కూడా ప్రసవాలకు ప్లాన్ చేస్తున్నట్టు అమెరికాలోని భారతీయ వైద్యులు ఆ కథనాల్లో పేర్కొంటున్నారు. అమెరికాలో హెచ్–1బీ, ఎల్–1 తాత్కాలిక వీసాలపై లక్షల మంది జీవిస్తున్నారు. వీళ్లంతా అమెరికాలో శాశ్వత పౌరసత్వం కోసం ఇచ్చే గ్రీన్‌కార్డు కోసం నిరీక్షిస్తున్నారు. 'తాము ఆరేండ్లుగా గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నామని, ఇదొక్కటే తమకు స్థిరత్వాన్ని ఇవ్వగలదు' అని ప్రియా అనే ఓ గర్భిణీ చెప్పింది. తమ బిడ్డ అమెరికాలో పుడితే జన్మతః పౌరసత్వం వస్తుందని ఎదురు చూశామని, ట్రంప్ నిర్ణయంతో భయాందోళనకు గురిఅవుతున్నామని ఆమె తెలిపారు. 'చాలా త్యాగాలు చేసి అమెరికా వచ్చాము, కానీ, ట్రంప్ నిర్ణయంతో దారులు మూసుకుపోయాయనే భావన కలుగుతున్నది' అని ఓ తండ్రి చెప్పాన్నారు. 'తమకు పుట్టే బిడ్డ ద్వారా పౌరసత్వం వస్తుందని భావించామని, ఇప్పుడు తమకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది' అని ఆయన ఆందోళన చెందుతున్నారు. పిల్లల ద్వారా పౌరసత్వం పొందేందుకు ప్రయత్నిస్తున్న తల్లిదండ్రులు చాలా రిస్క్ చేస్తున్నారు. నెలలు నిండకున్నా ముందస్తు ప్రసవాల కోసం సిద్ధమవుతున్నారు. దీనివల్ల తల్లీ బిడ్డలిద్దరికీ ప్రాణాపాయమని వైద్యులు చెప్తున్నా, పౌరసత్వమే జీవిత పరమావధిగా వారు భావిస్తున్నారని అక్కడి వైద్యుల మాటల్లో స్పష్టమవుతున్నది. అంటే, ఇప్పుడు పౌరసత్వం కోసమే ముందస్తు ప్రసవాలకు మొగ్గు చూపడం వల్ల.. ప్రసవ సమయంలో సమస్యలు గట్టెక్కినా.. ఆ తర్వాత పరిస్థితి ఏమిటి? నెలలు నిండని బిడ్డ జీవితాంతం సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు చెప్తున్నారు. ఊపిరితిత్తులు ఎదగకపోవడం, నాడీ వ్యవస్థకు సంబంధించిన సవాళ్లతో బాధపడాల్సి ఉంటుంది. ఉన్న ఊరు కన్నతల్లి వంటిదని మన పెద్దలు ఏనాడో చెప్పారు. బతుకుదెరువు కోసం ఎవరు ఎక్కడికి వెళ్లి జీవించినా తిరిగి రావాల్సింది సొంత గ్రామానికే. అయినా ప్రపంచం కుగ్రామమైన నేపథ్యంలో ఎవరు ఎక్కడ నివసిస్తే ఏముంది. అమెరికా పౌరసత్వ మోజులో పడి నిండు గర్భిణులు ప్రాణాలను పణంగా పెట్టడం భావ్యమేనా? భావితరాల బతుకు ను ప్రశ్నార్థకం చేయడం సమంజసమేనా? ముమ్మాటికీ కాదు. అందుకే%% మాతృ దేశానికి దూరంగా జీవిస్తున్న భారతీయులు కనీసం మాతృత్వపు మాధుర్యాన్నైనా ఆస్వాదించాలి. ఎవరో దయతలచి ఇచ్చే పౌరసత్వం కోసం కన్న పేగును దూరం చేసుకోవద్దు. కడుపు కోతను మిగుల్చుకోవద్దు. అమ్మతనాన్ని అవహేళన చేయవద్దు.

## రోజూ ఈ గింజలు తింటే కొవ్వు ఐస్‌లా కరిగిపోతుంది తెలుసా..?



ఈ మధ్య కాలంలో చాలామంది హై కొలెస్ట్రాల్ సమస్యను ఎదుర్కొంటున్నారు. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటినే ఫ్లాక్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజల్లో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి. అదేవిధంగా జనపనార విత్తనాలు తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తోపాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజల్లో ఒమేగా–6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడుతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటిలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.

## జామ ఆకులు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు ఈ విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు



జామ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. జామకాయలను కూడా చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. జామ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం ఉండవు. ఇలా జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే కేవలం పండ్లే కాదు.. ఆకులు కూడా మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో ఎంతగానో పనిచేస్తాయి.

**నోటి సమస్యలకు..**

జామ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. జామ ఆకుల్లో అధిక మొత్తంలో ట్యానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. అందువల్ల నోటిపూత, నోటిలో పుండ్లు, చిగుళ్ల వాపు, గొంతు నొప్పి వంటి నోటి సమస్యలతో బాధపడేవారు లేత జామ ఆకులను నమిలితే ప్రయోజనం ఉంటుంది. లేదా జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలించాలి. దీంతో సమస్యలు తగ్గుతాయి. అలాగే జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెన్ను నొప్పికి..**

ప్రస్తుత తరుణంలో చాలా మంది వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. నిత్యం కంప్యూటర్ల ఎదుట కుర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో వెన్ను నొప్పి వస్తోంది. అయితే ఈ సమస్య ఉన్నవారు జామ ఆకుల నీళ్లను రోజూ తాగుతుండాలి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జామ ఆకుల నీళ్లను రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. జామ ఆకుల్లో క్యాన్సర్ కణాలను నాశనం చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు రక్షించబడతాయి. క్యాన్సర్లు రాకుండా ఉంటాయి.

**నిద్రలేమి సమస్యకు..**

రాత్రి పూట జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను భోజనం చేసిన అనంతరం తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. దీంతో మనస్సు ప్రశాంతంగా మారి చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. జామ ఆకుల నీళ్లను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. పొట్టలో గ్యాస్ ఉత్పత్తి కాదు. మలబద్ధకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల నీళ్లను తాగితే శరీరంలోని అన్ని అవయవాలకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఇలా జామ ఆకులతో అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

### 365 వ్యాలిడిటీతో బీఎస్ఎన్ఎల్
## సరికొత్త కొత్త ప్లాన్ ఫుల్ డిటెయిల్స్ ఇవే




ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ఈ ప్లాన్‌తో తరుచుగా రీచార్జ్ చేసుకునే తిప్పలు తప్పనున్నాయి. ఇటీవల బీఎస్ఎన్ఎల్ 425 రోజుల రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. ఇప్పుడు యూజర్లకు అలాంటి కొత్త ప్లాన్‌నే తీసుకురాగా.. పోటీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల్లో టెన్షన్‌ను పెంచుతున్నది. బీఎస్ఎన్ఎల్ కొత్తగా 365 రోజుల వాలిడిటీ ప్లాన్‌ను పరిచయం చేసింది. ఇందులో యూజర్లకు రూ.1999తో రీచార్జ్ చేసుకుంటే మొత్తం 600 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అలాగే, అన్‌లిమిటెడ్ కాలింగ్ సౌకర్యం ఉంటుంది. యూజర్లు ఎక్కువగా ఎలాంటి పరిమితి లేకుండా డేటా, కాలింగ్‌ను ఆస్వాదించాలని కోరుకుంటారు. ఈ క్రమంలో ఇది యూజర్లకు ఫీచర్ రిచ్ ప్యాకేజీని అందిస్తున్నది. స్మార్ట్‌ఫోన్స్ ఎక్కువగా వాడే వారికి ఇది అత్యుత్తమ ప్లాన్ అని బీఎస్ఎన్ఎల్ పేర్కొంటుంది. ఒక్కసారి రీచార్జ్ చేస్తే 365 రోజులు చెల్లుబాటవుతుందని.. పదే పదే రీచార్జ్ చేయాల్సిన అవసరం ఉండదని చెబుతున్నది. ఈ ప్లాన్‌లో అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ వాయిస్ కాల్ సౌకర్యం ఉంటుంది. ఇక రోజూ వంద ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్లాన్‌లో హైలెట్ 600 జీబీ డేటా. ప్రతి రోజు 1.5 జీబీ కంటే ఎక్కువగా డేటా అందుతుంది. అలాగే, కాలర్ ట్యూన్స్ సహా వాస్ సేవలు సైతం పొందవచ్చు. ఇతర టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల ప్లాన్‌లతో పోలిస్తే.. ఈ ప్లాన్ చౌకగా ఉంటుందని టెలికాం దిగ్గజం పేర్కొంటుంది.

### వినియోగదారులకు ఎయిర్‌టెల్
## షాక్ ఆ ప్లాన్లపై డాటా ఎత్తివేత




టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ నూతన మార్గదర్శకాల ప్రకారం ప్రముఖ టెలికం సంస్థ ఎయిర్‌టెల్ రెండు ప్రీపెయిడ్ ప్లాన్లలో మార్పులు చేసింది. రూ.509, రూ.1,999 ప్రీపెయిడ్ ప్లాన్లలో డాటా ఆఫర్‌ను ఎత్తివేసింది. ప్రస్తుతం అత్యధిక ప్రీపెయిడ్ ప్లాన్లు డాటాతోపాటు వాయిస్, ఎస్ఎంఎస్ కలుపుకొని ఆఫర్ చేస్తున్నాయి. టెలికం సంస్థలు ప్రత్యేకంగా వాయిస్ లేదా ఎస్ఎంఎస్ సర్వీసులు అందించే ప్లాన్లను ప్రవేశపెట్టాలని ట్రాయ్ సూచించిన విషయం తెలిసిందే. దీంతో ఎయిర్‌టెల్ కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిలో 84 రోజుల కాలపరిమితితో రూ.509 ప్రీపెయిడ్ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 900 ఎస్ఎంఎస్‌లు అందిస్తున్నది. అలాగే రూ.1,999 ప్రీపెయిడ్ ప్లాన్ కింద 3 వేల ఎస్ఎంఎస్‌లు, అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ అందిస్తున్న ఈ ప్లాన్ కాలపరిమితి ఏడాది.

ఇంకా చదవల్సిన వార్తలు

**హెచ్‌యూఎల్ లాభం 2,989 కోట్లు**

న్యూఢిల్లీ, జనవరి 22: ఎఫ్ఎంసీజీ దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్..ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను రూ.2,989 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. 2023-24 ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,508 కోట్లతో పోలిస్తే 19.18 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.16,050 కోట్లకు చేరుకున్నది.

## గోల్డ్ ఆల్‌టైమ్ హై

**తొలిసారి రూ.82,730 పలికిన తులం ధర**



బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ హైని తాకింది. బుధవారం దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలో మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ 10 గ్రాములు రూ.82,730 పలికింది. ఈ ఒక్కరోజే రూ.630 పెరిగింది. నగల వ్యాపారులు, రిటైలర్ల నుంచి పుత్తడి కొనుగోళ్లకు డిమాండ్ కొనసాగుతుండటంతో మార్కెట్‌లో రేట్లు పరుగులు పెడుతున్నాయి. నిజానికి గత ఆరు రోజులుగా ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆల్‌టైమ్ హైకి చేరాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు సైతం కలిసొచ్చాయని ఈ సందర్భంగా అఖిల భారత సరఫా అసోసియేషన్ తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నది.

**3 నెలల తర్వాత..**

మార్కెట్‌లో పసిడి ధరలు ఆల్‌టైమ్ హైల్లో కదలాడటం దాదాపు 3 నెలల తర్వాత ఇప్పుడే. గత ఏడాది అక్టోబర్ 31న 24 క్యారెట్ గోల్డ్ తులం రేటు తొలిసారి రూ.82,400గా నమోదైంది. అప్పట్నుంచి ఇప్పటిదాకా ఆ స్థాయిని ధరలు దాటిన దాఖలాలు లేవు. కానీ బుధవారం ఆ రికార్డు చెరిగిపోయి కొత్త రికార్డు నమోదైంది. కిలో వెండి ధర కూడా ఈ ఒక్కరోజే రూ.1,000 పుంజుకున్నది. రూ.94,000 పలికింది. ఇక గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 10.20 డాలర్లు పెరిగి 2,769.40 డాలర్లుగా ఉన్నది. ఔన్స్ సిల్వర్ 31.58 డాలర్లు పలికింది.

**హైదరాబాద్‌లో..**

హైదరాబాద్‌లో 10 గ్రాముల 99.9 స్వచ్ఛత (24 క్యారెట్) పుత్తడి రేటు రూ.82,090గా ఉన్నది. మంగళవారంతో పోల్చితే రూ.860 ఎగిసింది. 99.5 స్వచ్ఛత (22 క్యారెట్) కలిగిన ఆభరణాల బంగారం ధర రూ.750 ఎగబాకి తులం రూ. 75,250గా ఉన్నది. మరోవైపు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)పై ఫ్యూచర్స్ ట్రేడ్‌లో గోల్డ్ కాంట్రాక్ట్‌లు ఫిబ్రవరి డెలివరీకిగాను రూ.299 లేదా 0.38 శాతం పెరిగింది. తులం రూ.79,523గా నమోదైంది. సిల్వర్ ఫ్యూచర్స్.. మార్చి డెలివరీకిగాను రూ.204 లేదా 0.22 శాతం ఎగిసి కిలో రూ.92,295గా ఉన్నది. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాల చుట్టూ నెలకొన్న అనిశ్చితి మదుపరుల పెట్టుబడులను పుత్తడి దిశగా తీసుకెళ్తున్నది. తాజాగా ధరల పెరుగుదల వెనుక ఉన్న ప్రధాన కారణం ఇదే.

## నిరాశపరిచిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

HDFC BANK
We understand your world

దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్ త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.16,736 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.16,373 కోట్ల లాభంతో పోలిస్తే 2 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.81,720 కోట్ల నుంచి రూ.87,460 కోట్లకు ఎగబాకినట్లు వెల్లడించింది. దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. ట్రంప్ దెబ్బకు మంగళవారం భారీగా నష్టపోయిన సూచీలు ఆ మరుసటి రోజు ఐటీ, బ్యాంకింగ్ షేర్ల అండతో తిరిగి లాభాల్లోకి వచ్చాయి. చివరి గంటలో మదుపరులు ఎగబడి కొనుగోళ్లు జరపడంతో సెన్సెక్స్ మళ్లీ 76 వేల పైకి చేరుకున్నది. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 567 పాయింట్లు అందుకొని 76,404. 99 పాయింట్లకు చేరుకోగా, నిఫ్టీ 130. 70 పాయింట్లు ఎగబాకి 23,155.35 పాయింట్ల వద్ద స్థిరపడింది. తీవ్ర హెచ్చుతగ్గుదల మధ్య కొనసాగిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో చివరి గంటలో మదుపరులు కొనుగోళ్లకు మొగ్గుచూపారని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.

# మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25.. ధర, ఫీచర్లు ఇవే

దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో బుధవారం రాత్రి వీటిని మార్కెట్‌లోకి లాంఛ్ చేసింది. ఎస్25, ఎస్25 ప్లస్, ఎస్25 అల్ట్రా పేరిట ఈ ఫోన్లను పరిచయం చేసింది. మరిన్ని ఆధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త సిరీస్ ఫోన్ల ధర, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎస్25, ఎస్ 25ం ఫోన్ల ధర, ఇతర వివరాలు..**

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25, ఎస్ 25ం ఫోన్లు 12జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజ్, 12జీబీం512జీబీ వేరియెంట్లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఫోన్లు ఐస్‌బ్లూ, మింట్, సిల్వర్ షాడో కలర్స్‌లో లభించనున్నాయి. ఎస్ 25లో 6.2 అంగుళాల ఫుల్‌హెచ్‌డీ డైనమిక్ అమోలోడ్ డిస్‌ప్లే, 120 రిఫ్రెష్ రేట్, 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. ఇక ఎస్ 25ంలో 6.7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7పై పనిచేస్తాయి. 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 12 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 10 ఎంపీ టెలిఫొటో కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది. ఇక ఎస్ 25 ఫోన్లో 25 వాట్స్‌కి సపోర్ట్ చేసే 4000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. అదేవిధంగా ఎస్ 25ంలో 45 వాట్స్‌కు సపోర్ట్ చేసే 4,900 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ రెండు ఫోన్లు వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తాయి. ఏడేళ్ల వరకూ సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇచ్చారు. ధర విషయానికొస్తే.. భారత్‌లో ఎస్ 25 ఫోన్ల ప్రారంభ ధర రూ.80,999గా ఉంది. ఎస్ 25ం బేసిక్ మోడల్ ధర రూ.99,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇక ఈ ఫోన్లు ఫిబ్రవరి 7 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు కంపెనీ ప్రకటించింది.



**ఎస్ 25 అల్ట్రా ఫోన్ల ధర, ఇతర వివరాలు..**

ఎస్ 25 అల్ట్రా మూడు వేరియంట్లలో లభించనుంది. 12జీబీ ర్యామ్ ం 256జీబీ స్టోరేజ్, 12జీబీ ర్యామ్ ం 51జీబీ స్టోరేజ్, 12%+%జీబీ ర్యామ్ ం 1టీబీ స్టోరేజ్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చారు. ఈ ఫోన్ల ధరలు రూ.1,29,999 నుంచి ప్రారంభమవుతాయి. టైటానియం బ్లాక్, గ్రే, సిల్వర్‌బ్లూ, వైట్ బ్లూ రంగుల్లో లభిస్తాయి. 6.9 ఇంచెస్ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే, 2,600 నిట్స్ బ్రైట్‌నెస్, 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేటు ఉంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, ఆండ్రాయిడ్ 15 ఓఎస్ ఆధారిత వన్ యూఐ 7తో ఇది పని చేస్తుంది. దీనికి కూడా 7 ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇవ్వనున్నారు. ఇందులో 45 వాట్స్‌కి సపోర్ట్ చేసే 5000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇందులో అధునాతనమైన కెమెరా ఫీచర్లు ఉన్నాయి. మొత్తం వెనక వైపు 4 కెమెరాలు ఇచ్చారు. 200 ఎమ్‌పీ ప్రైమరీ కెమెరా, 50 ఎమ్‌పీ అల్ట్రా వైడ్ కెమెరా, 50 ఎమ్‌పీ టెలీ ఫొటో కెమెరా, 10 ఎమ్‌పీ టెలిఫొటో కెమెరా అమర్చారు. సెల్ఫీ కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది.

# ఆదాయ పన్ను తగ్గాలి బడ్జెట్‌లో మెజారిటీ ట్యాక్స్‌పేయర్స్ కోరేదిదే






**గ్రాంట్ థోంటన్ భారత్ సర్వే**

రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) రేట్లు తగ్గాలనే అత్యధిక వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు కోరుకుంటున్నట్టు బుధవారం గ్రాంట్ థోంటన్ భారత్ ప్రీ-బడ్జెట్ సర్వే తెలిపింది. 57 శాతం మందిది ఇదే మాట అని స్పష్టం చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. ఈ క్రమంలో తాజా సర్వే ఫలితాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

**ప్రోత్సాహకాలు పెరగాలి**

ప్రస్తుతం వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల్లో 72 శాతం మంది కొత్త ఆదాయ పన్ను విధానాన్నే ఎంచుకుంటున్నారు. అయినప్పటికీ 63 శాతం మంది పాత ఆదాయ పన్ను విధానం కిందనున్న ప్రోత్సాహకాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడుతున్నట్టు సర్వే పేర్కొన్నది. ఇక కొత్త పన్ను విధానంలోనూ పన్ను రేట్లు తగ్గాలని దాదాపు 46 శాతం మంది డిమాండ్ చేస్తుండగా, ఈసారి పన్ను మినహాయింపు పరిమితుల్ని పెంచుతారన్న విశ్వాసాన్ని 26 శాతం మంది వ్యక్తం చేశారు. ఈ సర్వేలో 500 మందికిపైగా పాల్గొనగా, వ్యక్తిగత ఆదాయ పన్ను తగ్గి, వ్యక్తుల ఆదా యం పెరిగేలా రాబో యే బడ్జెట్ నిర్ణయాలుండాలని అంతా కోరుకుంటున్నట్టు గ్రాంట్ థోంటన్ వెల్లడించింది.

**సర్వేలో డిమాండ్లు**

కొత్త ఆదాయ పన్ను విధానం కింద హౌజ్ ప్రాపర్టీ నష్టాలను తమ వ్యక్తిగత ఆదాయాలకు తగ్గట్టు సర్దుబాటు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని 53 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్ కోరుతున్నారు.

పాత ఆదాయ పన్ను విధానంలో సర్దుబాట్ల పరిమితిని పెంచాలని లేదా రూ.2 లక్షల పరిమితిని తొలగించాలని సుమారు 47 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్ డిమాండ్ చేస్తున్నారు.

నష్టాల సర్దుబాటుతో నిర్మాణ రంగంలో పెట్టుబడులకు దన్ను లభిస్తుందని మెజారిటీ వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారులు అభిప్రాయపడుతున్నారు.

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) పన్ను మినహాయింపు పరిమితుల్ని పెంచాలని, ఎన్‌పీఎస్ మొత్తాల ఉపసంహరణ నిబంధనల్ని ఇంకా సరళతరం చేయాలని, దీనివల్ల రిటైర్మెంట్ సేవింగ్స్‌కు ఊతమిచ్చినట్టు అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

విద్యుత్తు ఆధారిత వాహన (ఈవీ) వినియోగం పెరిగేలా వాటి కొనుగోళ్లపై పన్ను ప్రోత్సాహకాలు అందివ్వాలి.

# మహిళలకు బిగ్ షాక్ బంగారం ధర ఎంత పెరిగిందంటే

బిజినెస్ డెస్క్: బంగారం ధరలు మహిళలకు షాక్ ఇస్తున్నాయి. నిన్న (బుధవారం) స్వల్పంగా తగ్గిన పసిడి ధర నేడు (23-01-2025) మళ్లీ పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.75,400 ఉండగా.. ఇవాళ ఉదయం 06:30 గంటల సమయానికి తులానికి రూ.10ల చొప్పున పెరిగి రూ.75,410కి చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర నిన్న రూ.82,240 ఉండగా.. నేడు తులానికి రూ.10లు పెరిగి రూ.82,250 వద్ద కొనసాగుతోంది. అలాగే హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల తులం పసిడి ధర నిన్నటి ధరలతో పోలిస్తే రూ.10లు పెరిగి రూ.75,260 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.10లు పెరిగి రూ.82,100గా ఉంది.



**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

దేశంలో వెండి ధరలు స్వల్ప ఊరటనిచ్చాయి. ఢిల్లీలో బుధవారం కిలో వెండి రూ.96,500 ఉండగా.. నేడు కిలోకు రూ.100 తగ్గి రూ.96,400గా ఉంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో నిన్న కిలో వెండి రూ.1,04,000 పలకగా.. నేడు కిలోకు రూ.100 తగ్గి రూ.1,03,900 పలుకుతోంది.

దేశవ్యాప్తంగా 22, 24 క్యారెట్ల గోల్డ్ రేట్లు ఇవే..

బెంగళూరు- రూ.75,260, రూ.82,100
భువనేశ్వర్- రూ.75,260, రూ.82,100
ముంబై- రూ.75,260, రూ.82,100
కోల్‌కతా- రూ.75,260, రూ.82,100
జైపూర్-రూ.75,410, రూ.82,250
హైదరాబాద్- రూ.75,260, రూ.82,100
విజయవాడ- రూ.75,260, రూ.82,100
ఢిల్లీ- రూ.75,410 రూ.82,250
చెన్నై- రూ.75,260, రూ.82,100

# స్టాక్‌మార్కెట్ కుదుపు తగ్గిపోయిన పొదుపు సంక్షోభంలో భారత మార్కెట్



సునామీలా ముంచేస్తోంది ఆర్థిక సంక్షోభం. ట్రంప్ అడుగుపెట్టిన వేళావిశేషం.. భల్లూకపు కౌగిట్లో నలిగిపోతోంది మన మార్కెట్. రియల్‌ఎస్టేట్ ఈగలు తోలుకుంటోంది. బడ్జెట్ తర్వాత చూద్దామన్నట్లు కస్టమర్లు కూడా వెయిటింగ్. ఇక బంగారం రేటు భగ్గుమంటుంటే.. పెట్టుబడులు పెట్టేవారు లేక బులియన్ మార్కెట్ కూడా కళతప్పుతోంది. ఇక డాలర్‌తో పోలిస్తే రికార్డు స్థాయిలో క్షీణిస్తోంది మన రూపాయి. ఇన్ని ప్రతికూలతలుంటే అప్పుచేసయినా పప్పుకూడు తినాలనే మన సమాజంలో ఇక సేవింగ్స్‌కి ఛాన్స్ ఎక్కడుంది? మదుపరులను ఎడాపెడా వాయించేస్తోంది స్టాక్‌మార్కెట్. ఆ మధ్య వరుస సెషన్లలో రోజూ లక్షలకోట్ల నష్టాలు. 52వారాల్లో దాదాపు 86వేల గరిష్టస్థాయిని అందుకున్న సెన్సెక్స్ కొత్త సంవత్సరంలో 76వేల దరిదాపుల్లోకి వచ్చేసింది. అంటే ఆర్నెల్లలోనే 10వేల పాయింట్లు ధమాల్. ట్రంప్ గద్దెనెక్కిన మర్నాడు ఏడునెలల కనిష్ఠానికి పడిపోయింది సెన్సెక్స్. ఏడున్నర లక్షల కోట్ల మదుపరుల సంపద మటాష్. అమెరికా సుంకాల భయానికి తోడు నెగిటివ్ ట్రెండ్‌తో స్టాక్‌మార్కెట్‌లో ఎటుచూసినా హాహాకారాలు. ఈ ఊచకోత బుధవారం కూడా కొనసాగుతుందనుకుంటే గుడ్డిలో మెల్లలా చివర్లో కాస్త కుదుటపడింది. మాయాజూదంలా మారిపోయింది మన స్టాక్‌మార్కెట్. చీమ చిటుక్కుమన్నా మార్కెట్‌లో భూకంపమొచ్చినట్లు ఊగిపోతోంది. ఆమధ్య కొత్త వైరస్ వార్తలొచ్చాయో లేదో కొన్నిరోజులు పడుతూనే ఉంది. కేవలం ఇండియాలోనేనా, మిగతా దేశాల్లో కూడా అలాగే ఉందా అంటే అమెరికా తప్ప అందరి పరిస్థితీ తుమ్మితే ఊడే ముక్కులాగే ఉంది. కొన్ని దేశాలను మాంద్యం భయం వెంటాడుతోంది. మిడిల్ ఈస్ట్‌లో జియోపాలిటిక్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ భయాలన్నీ ప్రస్తుతం ఆసియా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ఈమధ్య జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ ఏకంగా 13 శాతం క్రాష్ అయి ఏడ్నెల్ల కనిష్ఠానికి పడిపోయింది. తైవాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, షాంఘై అన్ని స్టాక్ మార్కెట్లకు ఇలాంటి అనుభవాలున్నాయి. మన మార్కెట్ రికవరీ అవుతుందా? మళ్లీ లాభాల బాట పడుతుందా అంటే కొందరు ఎస్ అంటున్నా.. మదుపరులకు ధైర్యం సరిపోవడంలేదు. జనవరిలో భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడిదారులు 44వేల396 కోట్లను ఉపసంహరించుకున్నారు. త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌లో కుదుపులకు కారణమయ్యాయి. ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారత ఈక్విటీల నుంచి పెట్టుబడులు వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇప్పటికే 58 వేల కోట్లదాకా ఉపసంహరించుకున్నారు. డాలర్ విలువ బలపడటం, బాండ్ ఈల్డ్స్ పెరుగుతుండటంతో అమెరికా మార్కెట్ వైపు చూస్తున్నారు ఫారిన్ ఇన్వెస్టర్లు. పసిడి మార్కెట్ అన్నా పచ్చగా ఉందా అంటే.. గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ తగ్గిపోతున్నాయి. పెరుగుట పెరుగుటకొరకే అన్నట్లు దూసుకుపోతోంది బంగారం రేటు. చూస్తుంటే తులం బంగారం రేటు లక్షయ్యేలా ఉంది. ఇప్పట్లో పసిడి సామాన్యులకు అందుబాటు వచ్చే పరిస్థితులు కనిపించటం లేదు. ట్రంప్ గెలవగానే తగ్గుముఖం పట్టిన బంగారం.. ఆయన ప్రమాణస్వీకారం తర్వాత కూడా భారీ ర్యాలీ కొనసాగిస్తోంది. ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలతో డాలర్ బలపడటంతో.. బంగారం ధరలు తగ్గొచ్చనే అంచనాలు కూడా ఉన్నాయి. పెట్టుబడికన్నా అలంకరణకే పసిడిని వినియోగిస్తాం మనం. దీంతో రేటు తగ్గినప్పుడు చూసుకుందామనో, ఉన్న బడ్జెట్‌తో వచ్చినంతే కొందామనే ధోరణి కూడా గోల్డ్‌మార్కెట్‌ని ప్రభావితం చేస్తోంది. సర్లే.. ఎన్నో అనుకుంటుంటాం. అన్నీ అవుతాయా ఏంటీ అనుకుంటే.. పోనీ రియల్ ఎస్టేట్ అయినా రొమ్మువిరుచుకుని నిలబడిందా అంటే అదీ సోసోనే. క్యాలెండర్ ఇయర్ 2024 చివరి త్రైమాసికంలో దేశంలోని 8 పెద్ద నగరాల్లో ఇళ్ల విక్రయాలో ఏకంగా 26 శాతం క్షీణత కనిపించింది. ఈ కాలంలో కొత్త ఇళ్ల లాంచింగ్‌లో కూడా 33శాతం క్షీణత కనిపించింది. డిజిటల్ రియల్ ఎస్టేట్ ట్రాన్సాక్షన్ అండ్ అడ్వైజరీ రిపోర్ట్ రిపోర్ట్ ప్రకారం నేషనల్ క్యాపిటల్ రీజియన్ మినహా, ఇతర నగరాల్లో ఇళ్ల విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. ఇదే కాలంలో ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అమ్మకాలు 50 శాతం పెరిగాయి. హోమ్ లోన్స్ వడ్డీ రేట్లు పెరగడం, ఇల్లు కొనుగోలు చేస్తే వచ్చే పన్ను మినహాయింపులు పరిమితంగానే ఉండటం, ఆదాయంలో అత్యధికం కుటుంబ ఖర్చులకే సరిపోవడం వంటి కారణాలతో ఇళ్లు కొనేవారు తగ్గిపోయారు. పెరుగుతున్న ప్రాపర్టీ ధరలతో వెయిట్ అండ్ సీ అన్నట్లున్నారు కొనుగోలుదారులు. పోపులగిన్నె నుంచి పోస్టాఫీస్ సేవింగ్స్‌దాకా ఒకప్పుడు పొదుపు అలవాటు ఉండేది. ఆధునిక జీవితంలో దాచుకోవడం అనేది బాగా తగ్గిపోయింది. పొదుపు తగ్గించుకుని రాజీపడకుండా ఖర్చు చేయడానికే అంతా మొగ్గు చూపుతున్నారు. దీంతో కొన్నాళ్లుగా దేశీయ పొదుపు రేటు తగ్గుతూ వస్తోంది. అంతర్జాతీయంగా పొదుపు రేటులో గతంలో 2, 3 స్థానాల్లో నిలుస్తూ వచ్చిన దేశం ఇప్పుడు నాలుగో స్థానంలో ఉంది. 2023%-%24 సంవత్సరానికి దేశ జీడీపీలో పొదుపు రేటు 30.2 శాతానికి పడిపోయింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com